# ప్రజా దీవెన

www.prajadeevena.com

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 155 | ఆదివారం | 5 ఏప్రిల్ 2026 | పేజీలు : 04 వెల ₹5


మంచిది. చూడండి, మీరు నాశనం చేసే మొదటి విషయం విశ్వాసం కాదు, దానికి ఒక ముగింపు ఉ ం టుంది. మీరు మీ జీవితంలో దేని నుంచో తప్పించుకోవడానికి ప్రయ త్నిస్తున్నారు మరియు దానికి దేవు డిని లేదా గురువును ఒక సాకుగా లేదా సమర్థనగా వాడుకుంటున్నా రు. ఏదో ఒక సమయంలో అది మి మ్మల్ని వణికిస్తుందని తెలిసి నమ్మ కం ఏర్పడుతుంది. నిరంతరం, మీ విశ్వాసం బలపడుతుంది మరి యు మీ భక్తి పదే పదే పునరుద్ధరిం చబడుతుంది. నిజమైన సత్యం ఎ న్నడూ విఫలం కాదు లేదా తడ బడదు. నిజం ఏమిటంటే, జరిగే ప్ర తిదానిపై మీరు శ్రద్ధ పెట్టకపోతే, అ ది తొలగిపోదు. మీ విశ్వాసం చా లా చిన్నదిగా మరియు లోతులేని దిగా ఉంటే, అది కదిలిపోతుంది. ఏదైనా సాధించాలనే మీ ఆశ మరి యు కోరిక దానిని నడిపిస్తాయి.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ



## బాసరకు బాసటగా

# దీర్ఘకాలిక ప్రణాళిక

## ఆలయ అభివృద్ధి పనుల కోసం రూ.225 కోట్లు మంజూరు

- రేపు సీఎం చేతుల మీదుగా భూమిపూజ
- రాష్ట్రంలోని ఆలయాల పరిసరాల్లో.. ఇకపై తిరుమల తరహా నిబంధనలు
- రాజకీయ పార్టీల సభలు, ప్రదర్శనలు, జెండాలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట
- ఎంతటి వీఐపీలైనా ఆలయ ప్రాంగణంలోకి వాహనాలకు నో ఎంట్రీ: సీఎం రేవంత్‌రెడ్డి
- ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.225 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ అభివృద్ధి పనులకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా భూమిపూజ నిర్వహించనున్నారు. పవిత్ర గోదావరి నదీ తీరాన ఉన్న బాసర అమ్మవారి క్షేత్రాన్ని నిత్యం వేలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటారు. నిత్యం అక్షరాభ్యాసాలతో ఈ క్షేత్రం విరాజిల్లుతుంది. వసంత పంచమి, తదితర పవిత్ర రోజుల్లో ఇంకా ఎక్కువ మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న మహారాష్ట్ర, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా

మిగతా 2 లో

### నేడు హైకోర్టు జోన్-2 భవన శంకుస్థాపన

### హైదరాబాద్‌కు చేరుకున్న సుప్రీం కోర్టు చీఫ్‌జస్టిస్ సూర్యకాంత్



## ఇరాన్‌కు ఇక గడబిడ తథ్యం

## గడువు 48 గంటలే

- ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక
- సమయం ముంచుకొస్తోంది..
- హోర్ముజ్‌ను తెరవాలని స్పష్టీకరణ
- ఇరాన్‌లోని బుషెహర్ అణు విద్యుత్ కేంద్రంపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్
- రేడియేషన్ వెలువడటం లేదు: ఐఏఈఏ
- ఇరాన్ ఎల్పీజీ, పెట్రో పరిశ్రమలపైకి అమెరికా, ఇజ్రాయెల్ దాడులు
- ఒక సిమెంటు ఫ్యాక్టరీ కూడా ధ్వంసం
- ఇది గల్ఫ్‌కు మరణశాసనమే! ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ

"వెంటనే ఒప్పందానికి రావాలని లేదా హోర్ముజ్ జలసంధిని తెరవాలని.. లేకుంటే ఇరాన్‌కు నరకం చూపిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు.

04

### ప్రతిష్టాత్మక పురపాలికలు

# ప్రతిపక్షం ఖాతాలో

- ఖానాపూర్ ఎన్నిక నేటికి వాయిదా
- మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు
- కాంగ్రెస్ అరాచకాలపై గెలిచాం : కేటీఆర్



03

కోర్టు వివాదాలు, రాజకీయ పార్టీల నేతల మధ్య విభేదాలు తదితర కారణాల వల్ల వాయిదా పడి న పలు మున్సిపాలిటీల చైర్మన్ ఎన్నికలు 51 రోజుల తర్వాత శనివారం జరిగాయి. ఇందులో రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నం, మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్ పీఠాలు బీఆర్ఎస్ సొంతమయ్యాయి. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక మాత్రం ఆదివారానికి వాయిదా పడింది.

### ఆ గ్యారంటీల అమలు

## చూపిస్తే రాజీనామా

అమలు చేయలేదని నేను నిరూపిస్తా సీఎం పదవికి రాజీనామా చేస్తారా? రేవంత్ రెడ్డికి బండి సంజయ్ సవాల్



03



## దక్షిణాది రాష్ట్రాలకు దండిగా ఎంపీ స్థానాలు

### సమర్థవంతంగా జనాభా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాల హక్కులు కాపాడతాం

- ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల పెంపునకు రాజ్యాంగ సవరణ చేస్తాం
- 18 వరకూ సమావేశాల పొడిగింపు.. కేరళం ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ



04

## బావిలోకి కారు

### ఒకే కుటుంబంలో 9 మంది మృతి

### మహారాష్ట్రలోని నాసిక్‌లో ఘోరం

ఓ కారు అదుపు తప్పి బావిలోకి దూసుకెళ్లడంతో.. ఒకే కుటుంబానికి చెందిన 9 మంది దుర్మరణం చెందారు. మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ విషాద ఘటనపై సీఎం దేవేంద్ర ఫడణవీస్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## రోహిత్‌రెడ్డికి ముగిసిన కస్టడీ

- ముగ్గురినీ కోర్టులో హాజరుపరిచిన పోలీసులు
- మరో 3 రోజులపాటు కస్టడీ కోరిన సిట్
- పిటిషన్‌పై తీర్పు రేపటికి వాయిదా
- చంచల్‌గూడ జైలుకు నిందితుల తరలింపు
- ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో కొనసాగుతున్న దర్యాప్తు



02

# గజ్వేల్‌లో గందరగోళం

- ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో సీఎం రేవంత్ ఫొటో పెట్టిన కాంగ్రెస్ నేతలు
- భారీగా కాంగ్రెస్ శ్రేణులు.. అడ్డుకున్న పోలీసులు.. తోపులాట.. అద్దాలు ధ్వంసం
- ఆఫీసుపై దాడి చేశారని బీఆర్ఎస్ ఫిర్యాదు
- సీఎం ఫొటోను తొలగించిన వంటేరు
- రేపు గజ్వేల్ బంద్‌కు గులాబీ పార్టీ పిలుపు
- దాడి చేయలేదు.. తప్పుడు ప్రచారం: కాంగ్రెస్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శనివారం ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటో లేదంటూ డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలసి వెళ్లి క్యాంపు ఆఫీసు ముట్టడించారు.



03



### క్యాంప్ ఆఫీస్‌పై కాంగ్రెస్ దాడి దుర్మార్గం

'ఇందిరమ్మ' ముసుగులో కాంగ్రెస్ గూండారాజ్

బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావు

03

# బాసరకు బాసటగా దీర్ఘకాలిక ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి

దర్శనానికి తరలివస్తారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని అంచనా. అయితే ప్రస్తుతమున్న దేవాలయ ప్రాంగణం ఇరుకుగా ఉండటమే కాకుండా క్యూ కాంప్లెక్స్ సౌకర్యం లేకపోవడంతో భక్తులకు ఇబ్బందికరంగా మారింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించింది. సీఎం రేవంత్‌రెడ్డి శృంగేరి పీఠాధిపతుల ఆశీర్వాదం, అనుమతి తీసుకుని ఆలయ పునరుద్ధరణ పనులకు రూ. 225 కోట్లు మంజూరు చేశారు.



### ఆలయాల ప్రాంగణాల్లో ఆధ్యాత్మికతకు పెద్దపీట..

రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహాలో నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సూచించారు. శనివారం బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీనిని పరిశీలించిన సీఎం.. పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకొని భక్తుల విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలన్నారు. ఆలయ ప్రాంగణం భవిష్యత్‌లో భారీ వృక్షాలతో అలరారేలా అవసరమైన మొక్కలు నాటాలని సూచించారు. ఆలయం సమీపంలో హెల్త్ సెంటర్ నిర్మించాలని, పుష్కరాలు, ఇతర ఉత్సవాల రోజుల్లో అక్కడ తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి భక్తులకు సేవలందించాలని అన్నారు. ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ ప్రాంగణం బయటే నిలిచిపోవాలని, ప్రాంగణంలోకి కేవలం విద్యుత్ వాహనాల (ఈవీ) ద్వారానే చేరుకునేలా చూడాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధి పనుల సమయంలో ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనుల నాణ్యతలో రాజీ పడితే సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు.

## నేడు హైకోర్టు జోన్-2 భవన శంకుస్థాపన

### హైదరాబాద్‌కు చేరుకున్న సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ సూర్యకాంత్

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో నిర్మించే తెలంగాణ హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు ఆదివారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేయనున్నారు. దీనికోసం ఆయన శనివారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. ఆయనకు సీఎస్ కె.రామకృష్ణా రావు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్ రాజు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఇతర ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికారు. ఉదయం 10.30 గంటలకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు.



## శాటిలైట్ మ్యాపింగ్‌తో సమగ్ర పంటల ప్రణాళిక

### పంట నష్టాల అంచనాలో పారదర్శకత: మంత్రి తుమ్మల

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పంటల సమగ్ర ప్రణాళికకు శాటిలైట్ మ్యాపింగ్ దిక్సూచి కావాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శాటిలైట్ డేటా ఆధారంగా వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడం అత్యవసరమన్నారు. ఈ ప్రణాళికకు పంటల అంచనా, దిగుబడి (ఉత్పత్తి), డిమాండ్, మార్కెటింగ్, సరఫరా వ్యవస్థ, గిడ్డంగుల సదుపాయాలు, పంటల నష్టం అంచనాతోపాటు పంటల బీమా తదితర అంశాలు అనుసంధానమై ఉంటాయన్న తుమ్మల.. వీటన్నింటి సమన్వయంలో శాటిలైట్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.



ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత సమర్థవంతంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో శాటిలైట్ మ్యాపింగ్ చేపడుతున్నామని ఆయన తెలిపారు. వ్యవసాయశాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులతో శాటిలైట్ క్రాప్ మ్యాపింగ్‌పై శనివారం సమీక్షించారు. శాటిలైట్ మ్యాపింగ్‌తో ప్రతి సీజన్‌లోనూ వర్షాభావ పరిస్థితులు, సాగులో ఉన్న పంటల రకాలు, దిగుబడి అంచనాలు, గిడ్డంగుల వసతులపై ముందే స్పష్టత లభిస్తుందని చెప్పారు. తత్ఫలితంగా రైతులకు సమయానుకూల సూచనలు చేయడంతోపాటు అవసరమైన చర్యలను వేగవంతం చేయడానికి వ్యవసాయశాఖకు సులభతరం అవుతుందన్నారు.

## మార్పు కోరుకుంటున్న మలయాళీలు

### కాంగ్రెస్ విజయం తథ్యం: పొంగులేటి

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మలయాళీలు మార్పు కోసం ఎదురు చూస్తున్నారని, కేరళంలో ఈ దఫా ఎన్నికల్లో రాజకీయ మార్పు అనివార్యమని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని యూడీఎఫ్ స్పష్టమైన మెజారిటీతో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి శనివారం అలెప్పిలోని మన్నన్‌చెరి పంచాయతీ కవుంకల్‌లో జరిగిన ప్రచారంలో పొంగులేటి పాల్గొన్నారు. ఈ దఫా ఎన్నికల్లో మార్పు కోసం మలయాళీలు ఎదురుచూస్తున్నారని వారితో ప్రత్యక్షంగా మాట్లాడినప్పుడు స్పష్టమైందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అవకాశమిస్తే తెలంగాణలో అమలవుతున్న ప్రజా సంక్షేమ మోడల్‌ను కేరళంలోనూ అమలు చేస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. ముఖ్యంగా మహిళా సాధికారత కోసం ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కేరళంలోని ప్రస్తుత సర్కారు ప్రజా సమస్యలను పక్కన బెట్టిందన్నారు. బీజేపీని విమర్శించే పేరుతో నాటకాలాడుతోందని పొంగులేటి ఆరోపించారు. బీజేపీ, సీపీఎం కలిసి సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు.



## రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

### ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది.



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# రోహిత్‌రెడ్డికి ముగిసిన కస్టడీ

### ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో కొనసాగుతున్న దర్యాప్తు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలో సంచలనం రేపిన మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్, కాల్పుల కేసులో ప్రధాన నిందితులైన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి, రితీశ్‌రెడ్డి, నమిత్ శర్మ పోలీసు కస్టడీ శనివారంతో ముగిసింది. దీంతో పోలీసులు వారిని రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచారు. కాగా, నిందితుల నుంచి మరింత సమాచారం రాబట్టాల్సి ఉందని, మరో మూడు రోజులపాటు వారిని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సిట్ అధికారులు శనివారం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిని రోహిత్‌రెడ్డి తరఫు న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికే విడతల వారీగా ఆరు రోజులపాటు విచారించిన సిట్.. ఇంకా విచారించడానికి ఏముందని కోర్టుకు విన్నవించారు. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం.. తీర్పును సోమవారానికి వాయిదా వేసింది. అనంతరం వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా.. మూడు రోజుల కస్టడీలో నిందితుల నుంచి సిట్ పలు కీలక విషయాలు రాబట్టింది. మార్చి 14న జరిగిన డ్రగ్స్ పార్టీలో రితీశ్‌రెడ్డి లైసెన్స్‌డ్ గన్‌ను నమిత్‌శర్మ ఎందుకు తీసుకున్నాడు? కాల్పులు ఎందుకు, ఎవరి ఆదేశాల మేరకు చేశాడు? అసలు నమిత్ శర్మ, రోహిత్‌రెడ్డికి మధ్య సంబంధమేంటి? వీరికి అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా సభ్యులతో సంబంధాలు ఉన్నాయా? మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆర్థిక లావాదేవీలు, విదేశాల్లో వ్యాపారాలు, గత ప్రభుత్వ హయాంలో డ్రగ్స్ పార్టీలు ఎక్కడ జరిగాయి? ఆ పార్టీల్లో ఎవరెవరు పాల్గొన్నారు? ఎన్ని రోజుల నుంచి ఈ వ్యవహారాలు జరుగుతున్నాయి? వంటి కీలక విషయాలను రాబట్టింది. ముఖ్యంగా రోహిత్‌రెడ్డి, ఆర్థిక పరమైన అంశాలు, విదేశీ టూర్లపై కీలక సమాచారం రాబట్టినట్లు తెలిసింది.

## సోదరులు, స్నేహితులతో కలిసి భార్యపై భర్త సామూహిక అత్యాచారం

### ప్రేమ పేరుతో మతాంతర వివాహం

### ఆపై కనిపించకుండా పోయిన నిందితుడు

### అతడు, అతని సోదరులపై పోలీసులకు మహిళ ఫిర్యాదు

### హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఘటన

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పెళ్లికి ముందు ప్రేమ పేరుతో వెంటపడ్డ తన భర్త.. తనను పెళ్లి చేసుకోవడం కోసం మతం కూడా మార్చుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పెళ్లికి ముందు, పెళ్లి తర్వాత తన సోదరులు, స్నేహితులతో కలిసి పలుమార్లు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపింది. పెళ్లి చేసుకున్న పది నెలల తర్వాత అతడు పరారయ్యాడని బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో చోటుచేసుకుంది. స్థానికంగా తన తల్లితో నివాసముంటున్న బాధితురాలు (26) వారి ఇంటి కింద ఉన్న దుకాణాన్ని అద్దెకు ఇచ్చేందుకు గత మే నెలలో ఓ వెబ్‌సైట్‌లో ప్రకటన ఇచ్చింది. అది చూసి నెల్లూరు జిల్లాకు చెందిన నవాజ్ అనే వ్యక్తి ట్రేడింగ్ వ్యాపారం చేస్తామని షాపును అద్దెకు తీసుకున్నాడు. కొంతకాలానికి బాధితురాలితో పరిచయం పెంచుకున్న అతడు.. ప్రేమ పేరుతో వెంటపడ్డాడు. ఆమెను పెళ్లి చేసుకోవడానికి తన మతం కూడా మార్చుకుంటానని నమ్మించాడు. ఈ క్రమంలో ఒకరోజు బేగంపేట్‌లో నివాసం ఉంటున్న తన సోదరుల ఇంటికి భోజనానికి అని తీసుకెళ్లాడు. అక్కడ జ్యూస్‌లో మత్తుమందు కలిపి ఇచ్చి బాధితురాలు స్పృహ కోల్పోయిన తర్వాత స్నేహితులు, సోదరులతో కలిసి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో.. గత సంవత్సరం జూన్ నెలలో కూకట్‌పల్లి రిజిస్ట్రార్ కార్యాలయంలో వారు పెళ్లి చేసుకున్నారు. పెళ్లి తర్వాత కూడా అనేక సార్లు అతనితో పాటు అతని సోదరులు, స్నేహితులు తనపై సామూహిక అత్యాచారం చేసినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితురాలు పేర్కొంది. రెండు నెలల నుంచి తన భర్త కనిపించకుండా పోయాడని తెలిపింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. సామూహిక అత్యాచారం బేగంపేట పరిధిలో జరిగినందున కేసును మల్కాజిగిరి కమిషనేట్‌కు బదిలీ చేసినట్లు చెప్పారు.

## సింగరేణి కార్మికులకు శుభవార్త

### సహజ మరణానికి కూడా పదిలక్షల బీమా

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్మికుల సంక్షేమం దిశగా మరో కీలక అడుగు పడింది. సింగరేణి యాజమాన్యం తీసుకున్న ప్రత్యేక చొరవతో, కార్మికులకు లభించే బీమా సౌకర్యం ఇప్పుడు మరింత విస్తృతమైంది. ఇకపై ప్రమాదవశాత్తు జరిగే మరణాలకే కాకుండా, సహజ మరణానికి కూడా రూ. 10 లక్షల ఉచిత బీమా పథకాన్ని అమలు చేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. సాధారణంగా బ్యాంకులు ప్రమాద బీమాను మాత్రమే అందిస్తుంటాయి. అయితే, సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం యూనియన్ బ్యాంక్ అధికారులతో జరిపిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికులందరికీ జీతాల ఖాతాలు అదే బ్యాంకులో ఉండటంతో, సామాజిక బాధ్యతలో భాగంగా ఈ అదనపు ప్రయోజనాన్ని కల్పించేందుకు బ్యాంక్ అంగీకరించింది.సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఇది వర్తిస్తుంది. ఈ నూతన బీమా విధానం ఈ నెల 1వ తేదీ నుండే అమలులోకి వచ్చింది. దీని కోసం కార్మికులు ఎటువంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది పూర్తిగా ఉచితంగా అందించే సేవ. సింగరేణి వంటి కష్టతరమైన వృత్తిలో ఉన్న కార్మికులకు ఈ పథకం పెద్ద అండగా నిలవనుంది. విధి నిర్వహణలో కాకుండా, ఇంటి వద్ద సహజంగా మరణించినా వారి కుటుంబాలకు ఈ 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందుతుంది. ఇది కార్మిక కుటుంబాల్లో భరోసాను నింపుతోంది. సింగరేణి చరిత్రలో ఇలా సహజ మరణానికి కూడా భారీ మొత్తంలో బీమా వర్తించడం ఇదే తొలిసారి అని కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. యాజమాన్యం , యూనియన్ బ్యాంక్ తీసుకున్న ఈ నిర్ణయంపై కార్మికుల నుండి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.



# ప్రతిష్టాత్మక పురపాలికలు ప్రతిపక్షం ఖాతాలో

**ఖానాపూర్ ఎన్నిక నేటికి వాయిదా**

**మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు**

**కాంగ్రెస్ అరాచకాలపై గెలిచాం : కేటీఆర్**





**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కోర్టు వివాదాలు, రాజకీయ పార్టీల నేతల మధ్య విభేదాలు తదితర కారణాల వల్ల వాయిదా పడి న పలు మున్సిపాలిటీల చైర్మన్ ఎన్నికలు 51 రోజుల తర్వాత శనివారం జరిగాయి. ఇందులో రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నం, మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ చైర్మన్ పీఠాలు బీఆర్ఎస్ సొంతమయ్యాయి. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక మాత్రం ఆదివారానికి వాయిదా పడింది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ టేకు ల సుదర్శన్‌రెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మున్సిపాలిటీలోని 24 వార్డులకు గాను బీఆర్ఎస్ 13 వార్డుల్లో, కాంగ్రెస్ 8, బీజేపీ 2, ఓ వార్డులో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. చైర్మన్ ఎన్నికకు ముందే బీఆర్ఎస్ తిరుగుబాటు అభ్యర్థి ఆకుల యాదగిరి, కాం గ్రెస్ కౌన్సిలర్లు, ఓ బీజేపీ కౌన్సిలర్, ఎక్స్ అఫీషియో సభ్యుడు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమావేశం నుంచి వెళ్లిపోయారు. కానీ, 12 మంది బీఆర్ఎస్ సభ్యులు, ఓ బీజేపీ సభ్యుడు, స్వతంత్ర అభ్యర్థితో కలిసి 14 మందితో కోరం ఉండడంతో ఎన్నికల ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. అలాగే, క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కు చెందిన గొడిసెల సంధ్యారాణి, వైస్ చైర్‌పర్సన్‌గా సీపీఐకి చెందిన మిట్టపల్లి సరిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపాలిటీలో 22 వార్డులుండగా.. బీఆర్ఎస్ కు 10సీట్లు, మిత్రపక్షమైన సీపీఐకి 4స్థానాలు దక్కా యి.

అలాగే కాంగ్రెస్‌కు ఏడు సీట్లు లభించగా, స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన గుర్రం నర్సయ్య మద్దతుతో ఆ పార్టీ సభ్యుల సంఖ్య 8కి చేరింది. అయితే, చైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ సభ్యులు గైర్హాజరయ్యారు. బీఆర్ఎస్, సీపీఐ మిత్రపక్షాలు కలిసి 14 మంది సభ్యుల హాజరుతో కోరం సరిపోవడంతో అధికారు లు ఎన్నిక పూర్తి చేశారు. ఇబ్రహీంపట్నం, క్యాతన్‌పల్లిలో బీఆర్ఎస్ విజయాల పట్ల ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాలను ఎదిరించి బీఆర్ఎస్ సాధించిన విజయాన్ని ప్రజాస్వామ్య జయకేతనంగా అభివర్ణించారు. ఈ అంశంలో తమ మిత్రపక్షమైన సీపీఐ సహకారం మరువలేమన్నారు.

**ఖానాపూర్‌లో కొనసాగిన పార్టీల పోరు**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆదివారానికి వాయిదా పడింది. శనివారం చైర్మన్ ఎన్నిక కోసం నిర్వహించిన సమావేశానికి ఐదో వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ మేస పోసవ్వ.. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కాంగ్రెస్ కౌన్సిలర్లతో కలిసి హాజరయ్యారు. అంతకుముందే బీఆర్ఎస్ కౌన్సిలర్లను తీసుకొని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్యా జాన్సన్ నాయక్, బీజేపీ కౌన్సిలర్లను తీసుకొని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ వచ్చారు. తొలుత చైర్మన్ అభ్యర్థిగా కాంగ్రెస్ నుంచి నిమ్మల రమేష్ పేరును ప్రతిపాదించగా.. ఆ తర్వాత బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ఉమ్మడి అభ్యర్థిగా బీఆర్ఎస్ కౌన్సిలర్ అంకం మౌనిక పేరును ప్రతిపాదించాయి. ఎన్నికల అధికారులు అంకం మౌనిక పేరును మొదట పిలవడంతో కాంగ్రెస్ అభ్యంతరం చెప్పగా.. ఇరువర్గాల మధ్య వాగ్వాదం మొదలైంది. ఆపై, ఎన్నికల అధికారి అభ్యర్థి పేరు చెప్పినప్పుడు మద్దతు తెలుపుతూ మిగిలిన సభ్యులు చేతులు పైకెత్తిన అంశంలోనూ వాగ్వాదం చోటు చేసుకుంది. ఎన్నికల అధికారులు ఎన్నిక ప్రక్రియను వాయిదా వేశారు. దీంతో బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించాయి. కౌన్సిలర్లు పోడియం ఎదుట బైఠాయించారు. ఈ క్రమంలో ఎనిమిదో వార్డు కౌన్సిలర్ సత్యవతి సొమ్మసిల్లి పడిపోగా ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఆ గ్యారంటీల అమలు చూపిస్తే రాజీనామా

**అమలు చేయలేదని నేను నిరూపిస్తా**

**సీఎం పదవికి రాజీనామా చేస్తారా?**

**రేవంత్ రెడ్డికి బండి సంజయ్ సవాల్**



**హుజూరాబాద్, ఏప్రిల్ 4 :** 'ఆరు గ్యారంటీలు రాష్ట్రంలో అమలైనట్లు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తా. లేదా వాటిలో ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని నిరూపిస్తా.. మీరు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెబుతారా?' అని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సవాల్ విసిరారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలవుతున్నాయని కేరళ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారని, ఇది పచ్చి అబద్ధమని విమర్శించారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డు స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అబద్ధాలాడడంలో రేవంత్‌రెడ్డికి అస్కార్ అవార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. 'కేరళ మీడియాను వెంట పెట్టుకొని తెలంగాణలో ఏ గ్రామానికైనా వెళ్దాం.. మహిళలకు నెలనెలా రూ. 2,500, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, రూ.4వేల ఆసరా పెన్షన్లు, నిరుద్యోగులకు రూ.4 వేల భృతి, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, కౌలు రైతులు, రైతు కూలీలకు రైతు భరోసా పైసలిస్తున్నట్లు నిరూపిస్తే నేను వెంటనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తా' అని అన్నారు. గతంలో బిహార్, ఢిల్లీ, హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే కారణమని విమర్శించారు. రేవంత్‌రెడ్డి కేరళకు వెళ్లింది కాంగ్రెస్ అధిష్ఠానానికి మూటలు అప్పగించడానికేనని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి చెప్పిన అబద్ధాలతోనే కేరళలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందన్నారు. 6 గ్యారంటీల అమలుపై క్షేత్ర స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని డిమాండ్ చేశారు.

# మేడారం పూజారి కుమారుడికి పరామర్శ

**ఘటనకు మంత్రులదే బాధ్యతన్న మధుసూధనాచారి**

**వరంగల్,ఏప్రిల్4 :** మేడారం గద్దెల వద్ద గతనెల 25న జరిగిన ప్రమాదానికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చేయాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి , ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. హన్మకొండలో ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమ్మక్క పూజారి కుమారుడు యువన్‌ను వారు పరామర్శించారు. బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బాలుడికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. మంత్రి సీతక్క వచ్చి పరామర్శించి రూ. 10వేలు చేతిలో పెట్టి వెళ్లి ఇప్పటి వరకు పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రులు ఇప్పటివరకు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. బాలుడికి అయ్యే వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించి, అతడి భవిష్యత్ కోసం కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బాధితుడి తల్లిదండ్రులకు ఒకరికి ప్రభుత్వ ఉ ద్యోగం ఇవ్వాలని కోరారు. వీరివెంట ఎట్టి జగదీష్, మాజీ జడ్పీటీసీ రామాసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్, ఈసం రామ్మూర్తి, మాజీ మదరి రామయ్య, కేయూ బీఆర్ఎస్వీ నాయకులు కొనుకంటి ప్రశాంత్, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్ పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలి

**డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్**

**సిద్దిపేట,ఏప్రిల్4 :** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేదీన హైదరాబాద్‌లో జరిగే 'ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాలు'పై జరిగే రాష్ట్రస్థాయి సభను జయప్రదం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సభ పోస్టర్‌ను సిద్దిపేట జిల్లా రాయపోల్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాకు గద్దర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్‌పై కాల్పులు జరిపిన ఏప్రిల్ 6వ తేదీన గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ దినాన్ని గద్దర్ పునర్జన్మ దినంగా సైతం పాటిస్తారని పేర్కొన్నారు. సోమవారం నాడు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 5 గంటల నుంచి జరిగే ఈ సభకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# గజ్వేల్‌లో గందరగోళం

**ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో సీఎం రేవంత్ ఫొటో పెట్టిన కాంగ్రెస్ నేతలు**

**భారీగా కాంగ్రెస్ శ్రేణులు.. అడ్డుకున్న పోలీసులు.. తోపులాట.. అద్దాలు ధ్వంసం**

**ఆఫీసుపై దాడి చేశారని బీఆర్ఎస్ ఫిర్యాదు**

**సీఎం ఫొటోను తొలగించిన వంటేరు**

**రేపు గజ్వేల్ బంద్‌కు గులాబీ పార్టీ పిలుపు**

**దాడి చేయలేదు.. తప్పుడు ప్రచారం: కాంగ్రెస్**



**గజ్వేల్, ఏప్రిల్ 4 :** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శనివారం ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటో లేదంటూ డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలసి వెళ్లి క్యాంపు ఆఫీసను ముట్టడించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా వెళ్లి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోను ఏర్పాటు చేశారు. అయితే కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో వచ్చినట్లు తెలుసుకున్న గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ వి.రవికుమార్.. తన సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి వారిని అదుపు చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కార్యాలయం అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి .. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌కు చేరుకుని ఏసీపీ నర్సింహులు, సీఐలు రవికుమార్, రవిరాజు, లతీఫ్‌తో కలిసి కార్యాలయాన్ని పరిశీలించారు. కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోను ప్రతాప్ రెడ్డి తొలగించారు. దానిని కింద పడవేస్తుండగా పోలీసులు తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే ఇల్లు లాంటిదని, ఇంగితజ్ఞానం లేకుండా రేవంత్‌రెడ్డి ఫొటోను ఏర్పాటు చేశారంటూ మండిపడ్డారు. అనంతరం పలువురు పార్టీ నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి క్యాంపు ఆఫసపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేశారు. సోమవారం గజ్వేల్ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారు. కాగా, గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

**దాడి చేయలేదు..**

క్యాంపు ఆఫీస్‌పై దాడి చేశామన్నది వాస్తవం కాదని డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి అన్నారు. పోలీసులు తమను అడ్డుకునే క్రమంలో తోపులాటలో అద్దాలు ధ్వంసమయ్యాయని తెలిపారు. మరోవైపు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఘటనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆస్తిగా ఉన్న క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చిత్రపటం లేకపోవడాన్ని గమనించి తమ పార్టీ కార్యకర్తలు అక్కడికి వెళ్లి చిత్రపటాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అంతే తప్ప.. అక్కడ ఎలాంటి దాడులూ జరగలేదని, తమ కార్యకర్తలు ఎలాంటి అశాంతి సృష్టించలేదని పేర్కొన్నారు. ఈ ఘటనను కొంత మంది కావాలనే దాడిగా ప్రచారం చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

# బెడిసికొట్టిన మందుబాబుల ప్లాన్

**వాట్సాప్ గ్రూప్‌తో తనిఖీలపై ముందే హెచ్చరికలు**

**ట్రాఫిక్ ఎస్ఐ ఎంటర్‌తో దొరికిపోయిన మోసం**

పెద్దపల్లి,ఏప్రిల్4 : డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల నుంచి తప్పించుకునేందుకు మందుబాబులు వేసిన ఒక మాస్టర్ ఎ÷-లాన్ డైరెక్టుగా పోలీసులకే దొరికిపోయింది. పోలీసులు ఎక్కడెక్కడ చెకింగ్ చేస్తున్నారో ముందే సమాచారం తెలుసుకునేందుకు వారు ఏకంగా ఒక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. అయితే, ఆ గ్రూప్‌లోకి నేరుగా ట్రాఫిక్ ఎస్ఐ ఎంట్రీ ఇవ్వడంతో మందుబాబుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. గోదావరిఖని ప్రాంతంలో కొంతమంది మందుబాబులు కలిసి 'పోలీస్ మామల స్క్వాడ్' పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించారు. కేవలం ఇద్దరితో మొదలైన ఈ గ్రూప్, చూస్తూనే వేల మంది సభ్యులకు చేరుకుంది. ఈ గ్రూప్ ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే.. పట్టణంలో ఎక్కడైనా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తుంటే, వెంటనే ఆ లొకేషన్ వివరాలను గ్రూప్‌లో షేర్ చేయడం. దీనివల్ల మందుబాబులు ఆ మార్గాల్లో వెళ్లకుండా ప్రత్యామ్నాయ దారులను వెతుక్కుని పోలీసుల కళ్లు గప్పేవారు. ఇటీవల వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. అతని సెల్ ఫోన్ తనిఖీ చేయగా ఈ వింత వాట్సాప్ గ్రూప్ వ్యవహారం బయటపడింది. ఆ గ్రూప్‌లోని మెసేజ్‌లను చూసిన స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ, వెంటనే అందులో ఒక సెల్ఫీ వీడియోను పోస్ట్ చేశారు. 'అరేయ్ మామ.. నేను ట్రాఫిక్ ఎస్ఐని రా మామ.. నా మీదే గ్రూప్ పెడతారా?' అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. 'నేను గోదావరిఖని మున్సిపల్ చౌరస్తాలో చెకింగ్ చేస్తున్నాను, దమ్ముంటే రండిరా మామ చూసుకుందాం' అని సవాల్ విసిరారు.ఆ వీడియోను చూసిన మందుబాబులు ఒక్కసారిగా హడలిపోయారు. వెంటనే గ్రూప్ నుండి లెఫ్ట్ అవ్వడం ప్రారంభించారు. అయితే ఎస్ఐ మాత్రం తగ్గేదేలే అన్నట్లుగా.. 'ఎవరూ వెళ్ళిపోకండి, మీ అందరి నెంబర్లు సేవ్ చేసుకున్నాను, ఫోటోలు కూడా తీశాను. మీ అందరికీ త్వరలోనే ఒక స్పెషల్ అవేర్నెస్ ప్రోగ్రామ్ పెడతాను, అందరూ రండి' అని అదిరిపోయే కౌంటర్ ఇచ్చారు. మందుబాబుల 'స్మార్ట్ ప్లాన్' పోలీసుల చేతికి చిక్కడంతో ఇప్పుడు గోదావరిఖనిలో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది. పోలీసులు సాంకేతికతను వాడుకుని మరీ మందుబాబుల ఆట కట్టించడంతో, ఇప్పుడు ఆ గ్రూప్‌లో ఉన్న సభ్యులంతా పోలీసులకు ఎక్కడ దొరికిపోతామో అని బిక్కుబిక్కుమంటున్నారు.

# క్యాంప్ ఆఫీస్‌పై కాంగ్రెస్ దాడి దుర్మార్గం

**'ఇందిరమ్మ' ముసుగులో కాంగ్రెస్ గూండారాజ్**

**బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్‌రావు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఇందిరమ్మ పాలన ముసుగులో రాష్ట్రంలో కాంగ్రెస్ గూండారాజ్యం నడుస్తున్నదని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేత, తెలంగాణ తొలి సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని శనివారం ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే కాంగ్రెస్ మూకలు దౌర్జన్యానికి దిగాయని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న తీరు బిహార్ గ్యాంగ్‌ను తలపిస్తున్నదని నిప్పులుచెరిగారు. ఏకంగా ప్రజాప్రతినిధుల క్యాంపు ఆఫీసులపై దాడులు చేస్తుంటే రాష్టంలో శాంతిభద్రతలు ఉన్నట్టా? లేనట్టా? కాపాడాల్సిన పోలీస్ యంత్రాంగం కాంగ్రెస్‌కు ప్రైవేట్ సైన్యంలా మారిందా? అధికార పార్టీ మూకదాడులను అడ్డుకోవడం లేదెందుకు? అంటూ ప్రశ్నలవర్షం కురిపించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యమయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఒకవైపు హేట్‌స్పీచ్ బిల్లు పేరిట ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజాపాలన? అని నిలదీశారు. సీఎం, మంత్రులు పొరు గు రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికొదిలేశారని మండిపడ్డారు. ఏడో గ్యారెంటీగా ప్రజాసామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి, ఇప్పుడు ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఎమర్జెన్సీ పాలన తెచ్చారని విరుచుకుపడ్డారు. 'రేవంత్‌రెడ్డి.. మీ అణచివేతలు, నిర్బంధాలు, దాడులకు బీఆర్ఎస్ బెదరదు. ప్రజాక్షేత్రంలో అధికారపక్షాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం.. ప్రజల తరఫున పోరాటం చేస్తాం' అని తేల్చిచెప్పారు.

# ఇరాన్‌కు ఇక గడబిడ తథ్యం

గడువు 48 గంటలే
ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక
సమయం ముంచుకొస్తోంది..
హోర్ముజ్‌ను తెరవాలని స్పష్టీకరణ
ఇరాన్‌లోని బుషెహర్ అణు విద్యుత్ కేంద్రంపై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్
రేడియేషన్ వెలువడటం లేదు: ఐఏఈఏ
ఇరాన్ ఎల్పీజీ, పెట్రో పరిశ్రమలపైకి అమెరికా, ఇజ్రాయెల్ దాడులు
ఒక సిమెంటు ఫ్యాక్టరీ కూడా ధ్వంసం
ఇది గల్ఫ్‌కు మరణశాసనమే!
ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ



దుబాయ్/వాషింగ్టన్/న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: వెంటనే ఒప్పందానికి రావాలని లేదా హోర్ముజ్ జలసంధిని తెరవాలని.. లేకుంటే ఇరాన్‌కు నరకం చూపిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. సమయం దగ్గరపడుతోందని స్పష్టం చేశారు. ఇక ఇరాన్‌లోని కీలకమైన బుషెహర్ అణు విద్యుత్ కేంద్రంపై మరోసారి దాడి జరిగింది. అణు రియాక్టర్‌కు సమీపంలోని భవనం ధ్వంసమై ఫిజికల్ ప్రొటెక్షన్ సర్క్యూట్ దెబ్బతిన్నది. ప్లాంటు భద్రతా సిబ్బంది ఒకరు మృతిచెందారు. అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) కూడా ఈ దాడిని ధ్రువీకరించింది. ప్రధాన రియాక్టర్‌కు ఎలాంటి నష్టం జరగలేదని, అణు ధార్మికత ఏదీ వెలువడటం లేదని ప్రకటించింది. బుషెహర్ అణు ప్లాంటుపై ఇది నాలుగో దాడి కావడం గమనార్హం. బుషెహర్ అణు కేంద్రంపై దాడి అత్యంత దుర్మార్గమైన చర్య అని రష్యా మండిపడింది. ఒకవేళ క్షిపణులు రియాక్టర్‌ను ఢీకొని పేలిపోయి ఉంటే, దారుణమైన ప్రమాదం జరిగి ఉండేదని ప్లాంటు నిర్వహణ సంస్థ రోసటామ్ చీఫ్ లిఖచేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాంటుపై దాడి జరిగిన 20 నిమిషాల్లోనే నిపుణులను అక్కడి నుంచి తరలించినట్టు వెల్లడించారు. హోర్ముజ్ జలసంధికి సమీపంలోఉండే బుషెహర్ పట్టణం ఇరాన్‌కు ముఖ్యమైన పారిశ్రామిక ప్రాంతం. అక్కడ అణు విద్యుత్ కేంద్రం, వివిధ రకాల పరిశ్రమలతోపాటు ఇరాన్ మిలిటరీ స్థావరాలు కూడా ఉన్నాయి. దీనితో యుద్ధం మొదలైనప్పటి నుంచీ అమెరికా, ఇజ్రాయెల్ తరచూ బుషెహర్ లక్ష్యంగా దాడులు చేస్తున్నాయి. మరోవైపు కొన్ని రోజులుగా పరస్పర దాడులు ఉధృతమవుతున్నాయి. ఇరాన్‌ను లొంగదీసుకోవాలన్న ఉద్దేశంతో.. ఆ దేశంలోని మౌలిక సదుపాయాలు, కీలక పరిశ్రమలనూ లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ఇప్పటికే కీలకమైన రెండు ఉక్కు కర్మాగారాలు, భారీ ఫార్మా కంపెనీ, కీలకమైన వంతెన, పలు విద్యుత్ సరఫరా వ్యవస్థలను ధ్వంసం చేయగా... తాజాగా పెట్రో, రసాయన పరిశ్రమలపై వైమానిక దాడులు చేసింది. ఖుజెస్థాన్ రీజియన్‌లోని మషహర్ సెజ్‌లో ప్రభుత్వ బందర్ ఇమామ్ కాంప్లెక్స్‌తోపాటు మరో రెండు పెట్రోకెమికల్ ప్లాంట్లపై ఇజ్రాయెల్, అమెరికా వైమానిక దాడులు జరిగాయని, ఐదుగురు చనిపోయారని మెహర్ వార్తా సంస్థ తెలిపింది. ఇక హెర్మోజ్‌గన్ ప్రావిన్స్‌లో బందర్ ఖమీర్ సిమెంటు ఫ్యాక్టరీపై దాడులు జరిగాయి.

### ఆ పైలట్ కోసం వేట!

ఇరాన్ కూల్చివేసిన ఎఫ్-15ఈ యుద్ధ విమానం పైలట్ కోసం వేట కొనసాగుతోంది. అటు అమెరికా, ఇటు ఇరాన్ కూడా సదరు పైలట్ కోసం తీవ్రస్థాయిలో గాలిస్తున్నాయి. పైలట్‌ను ప్రాణాలతో పట్టుకుంటే భారీగా బహుమతి ఇస్తామన్న ఇరాన్ అధికారుల ప్రకటనలతో స్థానిక గిరిజనులు కూడా విస్తృతంగా వెతుకుతున్నారు. ఎఫ్-15ఈ ఫైటర్‌లోని ఇద్దరు పైలట్లు అది కూలిపోయే సమయంలో ఎజెక్ట్ సీట్ల సాయంతో నేలపై దిగారు. వెంటనే సీ-130 విమానాలు, బ్లాక్ హాక్ హెలికాప్టర్లతో గాలింపు చర్యలు చేపట్టిన అమెరికా అధికారులు ఒక పైలట్‌ను రక్షించినట్టు వెల్లడించారు. మరొకరి కోసం వెతుకుతున్నారు. అయితే గాలింపు కోసం వచ్చిన విమానాలు, హెలికాప్టర్లపై ఇరాన్ స్థానిక మిలీషియాలు, సైన్యం కాల్పులు జరుపుతున్నాయి. ఈ క్రమంలో రెండు హెలికాప్టర్లు దెబ్బతిన్నట్టు ఇరాన్ మీడియా వెల్లడించింది. మరోవైపు శుక్రవారమే హోర్ముజ్ జలసంధి సమీపంలో అమెరికా ఏ-10 వార్ట్‌హాగ్ విమానాన్ని కూడా ఇరాన్ కూల్చివేసింది.

### అధునాతన రక్షణ వ్యవస్థలతో కూల్చేశాం

ఇప్పటివరకు వినియోగించని అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను రంగంలోకి తెచ్చామని, దాని సాయంతోనే అమెరికా విమానాలను కూల్చివేశామని ఇరాన్ అత్యున్నత మిలిటరీ కమాండ్ 'ఖతామ్ అల్ అన్బియా' ప్రతినిధి ప్రకటించారు. ఇరాన్ గగనతలంపై తాము తిరిగి పూర్తి పట్టు సాధిస్తున్నామని తెలిపారు. కూలిపోయినది ఎఫ్-15ఈ ఫైటర్ అని అమెరికా చెబుతున్నా.. తాము శుక్రవారం ఒక ఎఫ్-35, రెండు ఏ 10 వార్ట్‌హాగ్స్, మూడు డ్రోన్లను కూల్చివేసినట్టు ఇరాన్ ఆర్మీ శనివారం ప్రకటించింది. ఇరాన్ దేశీయంగా అభివృద్ధి చేసిన మాజిద్ స్వల్పశ్రేణి రక్షణ వ్యవస్థ సాయంతోనే అమెరికా ఫైటర్లు, డ్రోన్లను కూల్చివేసినట్టు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఆరు కిలోమీటర్ల ఎత్తు వరకు, 15 కిలోమీటర్ల దూరం వరకు వెళ్లగలిగే ఈ క్షిపణులు కేవలం 70 కేజీల వరకు బరువు మాత్రమే ఉంటాయి. ఈ క్షిపణి వ్యవస్థ ఎలాంటి రాడార్లను ఉపయోగించదు. అందువల్ల శత్రుదేశ విమానాలు సిగ్నళ్ల ద్వారా గుర్తించే అవకాశం లేదు. మాజిద్ వ్యవస్థ కేవలం దృశ్య, ఉష్ణోగ్రతల ఆధారంగా పనిచేసే ఆప్టికల్, ఇన్‌ఫ్రారెడ్ సెన్సర్లతోనే పనిచేస్తుంది. యుద్ధ విమానాలను గుర్తించి, వాటి నుంచి వెలువడే వేడి ఆధారంగా వెంబడించి దాడి చేస్తుంది. చిన్న పరిమాణంలో ఉండే ఈ వ్యవస్థలను సులభంగా తరలించవచ్చు, ఎక్కడైనా దాచి వినియోగించుకోవచ్చు. దానికితోడు ఇరాన్‌లో దాడుల కోసం అమెరికా యుద్ధ విమానాలు తక్కువ ఎత్తులో ప్రయాణిస్తుంటాయి. ఈ క్రమంలో మాజిద్ క్షిపణి వ్యవస్థలకు దొరికిపోతున్నాయి.

### 37 సార్లు ఓడించామని చెప్పుకొన్నారుగా..!

అమెరికాకు వరుస ఎదురుదెబ్బలు, యుద్ధ విమానాలను కోల్పోవడాన్ని ప్రస్తావిస్తూ.. ఇరాన్ పార్లమెంటు స్పీకర్ ట్రంప్‌ను ఎద్దేవా చేస్తూ పోస్టు పెట్టారు. "అత్యంత అద్భుతమైన, ఎలాంటి వ్యూహమూ లేని యుద్ధంలో ఇరాన్‌ను వరుసగా 37 సార్లు ఓడించారు. ప్రభుత్వాన్ని మార్చేస్తామంటూ హూంకరించి.. ఇప్పుడు "హే.. ఎవరికైనా మా పైలట్లు కనిపించారా.. ప్లీజ్' అంటూ వెతుక్కుంటున్నారు. అసలైన మేధావులు.. అద్భుతమైన పురోగతి" అని ఎగతాళి చేశారు. 50 మంది ఇజ్రాయెల్ నిఘా అధికారుల వ్యక్తిగత వివరాలను ఇరాన్‌కు చెందిన హందాలా హ్యాకర్ల గ్రూపు బయటపెట్టింది. కొన్ని నెలలుగా సైబర్ ఆపరేషన్లు చేపట్టి.. 'ఇజ్రాయెల్ మిలిటరీ ఇంటెలిజెన్స్ యూనిట్ 9900'కు చెందిన సీనియర్ అధికారుల వివరాలను సేకరించినట్టు తెలిపింది. ఇటీవలే అమెరికా ఎఫ్‌బీఐ డైరెక్టర్ వ్యక్తిగత ఈ-మెయిల్‌ను హ్యాక్ చేసి.. అందులోని డాక్యుమెంట్లను, ఫొటోలను ఆన్‌లైన్‌లో పెట్టిన హ్యాకర్ల గ్రూపు ఇదే కావడం గమనార్హం.

### హోర్ముజ్ తెరుస్తారా.. నరకాన్ని చూస్తారా?

యుద్ధ విరమణ కోసం అమెరికాతో ఒప్పందానికి పెట్టిన గడువు ముగిసిపోతోందని.. గడువు దాటితే ఇరాన్‌పై నరకం విరుచుకుపడుతుందని ట్రంప్ హెచ్చరించారు. మరో 48 గంటలే మిగిలి ఉందని పేర్కొంటూ శనివారం ఉదయం(భారత్‌లో రాత్రి) ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. "నేను ఇరాన్‌కు పది రోజులు గడువు ఇచ్చిన విషయం గుర్తుందా? ఒక ఒప్పందానికి రావాలని లేదా హోర్ముజ్ జలసంధిని తెరవాలని చెప్పాను. ఆ సమయం ముగిసిపోతోంది. మరో 48 గంటల్లో ఇరాన్‌పై నరకం విరుచుకుపడుతుంది" అని పేర్కొన్నారు. మరోవైపు, ఇరాన్‌లో కూలిన విమానంలోని పైలట్ ఆ దేశ సైన్యానికి చిక్కబోరని భావిస్తున్నట్టు 'ది ఇండిపెండెంట్' వార్తా సంస్థకు ఇచ్చిన ఫోన్ ఇంటర్వ్యూలో అన్నారు.

## గల్ఫ్‌కు మరణశాసనమే!

### ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ

బుషెహర్ అణు విద్యుత్ కేంద్రంలో ప్రమాదం జరిగితే గల్ఫ్ దేశాలకు మరణశాసనమేనని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ హెచ్చరించారు. అణు కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రాంతీయంగా తీవ్ర పరిణామాలకు దారితీస్తాయని స్పష్టం చేశారు. అణు కేంద్రాల విషయంలో పశ్చిమ దేశాలు ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నాయని మండిపడ్డారు. "ఉక్రెయిన్‌లోని జపోరిజియా అణు కేంద్రం వద్ద జరిగిన యుద్ధంపై పాశ్చాత్య దేశాలు వ్యక్తం చేసిన ఆగ్రహం గుర్తుందా? ఇప్పుడు అమెరికా-ఇజ్రాయెల్ మా బుషెహర్ నాలుగుసార్లు దాడులు చేశాయి. ఒకవేళ రేడియో ధార్మికత వెలువడితే.. అది మా రాజధాని టెహ్రాన్‌కు కాదు.. గల్ఫ్ దేశాల రాజధానుల్లోని ప్రజలకు మరణశాసనంగా మారుతుంది" అని అరాగ్చీ పేర్కొన్నారు. కాగా, పాకిస్థాన్ వేదికగా జరుగుతున్న దౌత్య ప్రయత్నాలను ఇరాన్ తిరస్కరించిందన్న ప్రచారాన్ని అరాగ్చీ ఖండించారు. అమెరికా షరతులు పెడుతుండటంతోనే ప్రతిష్ఠంభన నెలకొందని పేర్కొన్నారు.



# దక్షిణాది రాష్ట్రాలకు దండిగా ఎంపీ స్థానాలు

### సమర్థవంతంగా జనాభా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాల హక్కులు కాపాడతాం
### ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల పెంపునకు రాజ్యాంగ సవరణ చేస్తాం
### 18 వరకూ సమావేశాల పొడిగింపు.. కేరళం ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ/తిరువల్ల, ఏప్రిల్ 4:** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంటు స్థానాలు తగ్గబోవని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టం చేశారు. విజయవంతంగా జనాభా నియంత్రణ చేసిన దక్షిణాది రాష్ట్రాలకు ఎంపీ సీట్లు తగ్గుతాయన్న ప్రచారం తప్పు అని చెప్పారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పథనంతిట్ట జిల్లా తిరువల్లలో శనివారం జరిగిన సభలో మోదీ మాట్లాడుతూ.. లోక్‌సభ సీట్ల పెంపు వల్ల రాష్ట్రాలన్నింటికీ లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. 'తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, గోవా తదితర రాష్ట్రాలు విజయవంతంగా జనాభాను నియంత్రించాయి. జనాభా వృద్ధి తక్కువగా ఉన్నా ఈ రాష్ట్రాల లోక్‌సభ స్థానాలు తప్పనిసరిగా తగ్గవు' అని ఆయన అన్నారు. దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ స్థానాలను పరిరక్షించడానికి పార్లమెంటు అవసరమైన చర్యలు తీసుకుంటుందని మోదీ వెల్లడించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పన కోసం పార్లమెంటు, రాష్ట్రాల శాసనభల స్థానాల పెంపుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు చేయడానికి ఈ నెల 16-18 తేదీలకు పార్లమెంటు సమావేశాలను పొడిగిస్తామన్నారు. దీంతో లోక్‌సభ స్థానాలు 543 నుంచి 816కు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాలకు లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ చెప్పిన నేపథ్యంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే, కాంగ్రెస్ నేతలు తమ ప్రమాదకర వ్యాఖ్యలతో గల్ఫ్ దేశాల్లోని భారతీయుల జీవితాలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నారని మోదీ ఆరోపించారు. అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో భారత్‌ను గల్ఫ్ దేశాలు శత్రుదేశంగా పరిగణించాలని కాంగ్రెస్ కోరుకుంటుందన్నారు. గల్ఫ్ దేశాలకు ఆగ్రహం తెప్పించేలా కాంగ్రెస్ నేతల ప్రకటనలు ఉన్నాయన్నారు. 'కాంగ్రెస్, ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ నాయకులకు నేనో విషయం చెప్పదలుచుకున్నా. రాజకీయాల స్థానం రాజకీయాలదే. ఎన్నికలు వచ్చి పోతుంటాయి. నాకు మాత్రం లక్షల మంది మలయాళీల భద్రతే ప్రాధాన్యం. అందుకు కట్టుబడి ఉంటాన్నేను.' అని ఆయన చెప్పారు. గల్ఫ్ దేశాలతో భారత్‌కు సత్సంబంధాలు ఉన్నాయన్న మోదీ.. భారతీయులను గల్ఫ్ దేశాలు తమ కుటుంబ సభ్యులుగా భావిస్తాయన్నారు. ఆ దేశాల్లో నివసిస్తున్న యువతకు, కూతుళ్లకు సమస్యలు రానివ్వొద్దని చెప్పారు. కేరళంలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని మోదీ పేర్కొన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ అధికారంలోకి వస్తుందన్నారు. క్రైస్తవుల జనాభా గణనీయంగా గల ఏడు ఈశాన్య రాష్ట్రాల్లో ఆరింటితోపాటు గోవాలో మాదిరిగా బీజేపీ అధికారంలోకి వస్తే కేరళం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. అపార శక్తి సామర్థ్యాలు ఉన్నా, అభివృద్ధిలో ఇతర రాష్ట్రాల కంటే వెనుకబడి ఉందన్నారు. అధికారంలో లేకున్నా కేరళం అభివృద్ధికి ఏ ఒక్క చిన్న అవకాశాన్ని వీడలేదని చెప్పారు. శబరి రైలు ప్రాజెక్టును ఎల్‌డీఎఫ్ సర్కారు జాప్యం చేయడం వల్ల తిరువల్ల ప్రాంత ప్రజలు గణనీయంగా నష్టపోతున్నారన్న ప్రధాని మోదీ.. బీజేపీ సారథ్యంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తే.. రాష్ట్ర అభివృద్ధికి గల ఆటంకాలన్నీ తొలగిపోతాయని, ఇది మోదీ గ్యారంటీ అని పేర్కొన్నారు.

# భారీ ఉగ్రకుట్ర భగ్నం

### కుట్రదారులు నలుగురి అరెస్ట్ చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ :** దేశంలో భారీ పేలుళ్ల ఉగ్రకుట్రను ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు భగ్నం చేశారు.

పేలుళ్లకు ప్రణాళికలు రచించిన నలుగురిని ఉత్తర ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) అరెస్టు చేసింది. నిందితులకు పాక్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. నలుగురు నిందితులను సాకిబ్ అలియాస్ డెవిల్, వికాస్ గెహ్లోవత్ అలియాస్ రౌనక్, లోకేశ్ అలియాస్ పాఎ÷-లా పండిట్ అలియాస్ బాబు అలియాస్ సంజు, అర్బాబ్‌గా గుర్తించారు. పాకిస్థాన్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరంతా పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా దేశవ్యాప్తంగా పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పాకిస్థాన్ తీవ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నట్లు విచారణలో ఏటీఎస్ పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ డెవిల్ అని తెలిపారు. మిగిలిన ముగ్గురితో కలిసి దేశంలో అతను పేలుళ్లకు ఎ÷-లాన్ చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న లక్నో రైల్వేస్టేషన్ వద్ద పేలుడుకు కుట్ర పన్నుతుండగా పక్కా సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై వివిధ చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలు, ఏడు స్మార్ట్ ఫోన్లు, 24 కరపత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నిందితులు కొన్ని ప్రదేశాల్లో చిన్నపాటి పేలుళ్లకు పాల్పడ్డారని.. దాన్ని వీడియో తీసి ఉగ్రసంస్థలకు పంపారని పోలీసులు తెలిపారు. దాని ద్వారా ఉగ్రసంస్థల నుంచి నిధులు సేకరించారని పేర్కొన్నారు. వీరంతా సోషల్ మీడియాను ఉపయోగించి యువతను తీవ్రవాదం వైపు ఆకర్షించే ప్రయత్నం చేశారన్నారు. రైల్వే సిగ్నల్స్, గ్యాస్ సిలిండర్ల ట్రక్కులు, ప్రభుత్వ కీలక ఆస్తులే లక్ష్యంగా దాడికి ఎ÷-లాన్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే వీరంతా రాజకీయ ప్రముఖుల ఇళ్లు, ప్రముఖ సంస్థల వద్ద రెక్కీ నిర్వహించారని.. ఆ సమాచారాన్ని పాకిస్థానీ హ్యాండ్లర్లకు పంపారని తెలిపారు. ఘజియాబాద్, అలీగఢ్, లక్నోతోపాటు ప్రముఖ ప్రదేశాల్లో వీరంతా సర్వే చేశారని పోలీసులు పేర్కొన్నారు.

# అమిత్ షా పర్యటనలో ఘర్షణ

### సీరియస్‌గా తీసుకున్న ఈసీ
### డిసిపి సహా ముగ్గురి సస్పెన్షన్

**న్యూఢిల్లీ :** పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనలోనే అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 2న మంత్రి అమిత్ షా బెంగాల్‌లోని భవానిపూర్‌లో పర్యటించారు. అక్కడ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. అయితే, ఈ రోడ్ షోలో ఘర్షణ వాతావరణం తలెత్తింది. బీజేపీ శ్రేణులు పాల్గొన్న ఈ రోడ్ షోలో టీఎంసీకి చెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. దీంతో ఇరుపక్షాల మధ్య దాడి జరిగింది. సాధారణంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొనే కార్యక్రమాలకు కఠిన భద్రత ఉంటుంది. ఇలాంటి దాడులకు అవకాశం ఉండదు. కానీ, భవానిపూర్‌లో మాత్రం హింసాత్మక వాతావరణం ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని ఈసీ కోరింది. ఈ నివేదిక ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యుల్ని చేస్తూ సిద్దార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. శాంతి భద్రతల్ని కాపాడటంలో వీరు విఫలమయ్యారని ఆరోపించింది.పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో భవానిపూర్ నియోజకవర్గం చాలా కీలకం. ఎందుకంటే ఇక్కడి నుంచి సీఎం మమతా బెనర్జీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. వీరిలో ఎవరు గెలిచినా సీఎం కావడం ఖాయం. అయితే, మమతను ఓడించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. అందుకే ఈ నియోజకవర్గంలో ఎన్నికల తతంగా ఆసక్తికరంగా మారింది.

# ఒంటిమిట్టలో నేత్రపర్వంగా చక్రస్నానం

**ఒంటిమిట్ట :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం 4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.



# బావిలోకి కారు.. ఒకే కుటుంబంలో 9 మంది మృతి

### మహారాష్ట్రలోని నాసిక్‌లో ఘోరం

**నాసిక్, ఏప్రిల్ 4:** ఓ కారు అదుపు తప్పి బావిలోకి దూసుకెళ్లడంతో.. ఒకే కుటుంబానికి చెందిన 9 మంది దుర్మరణం చెందారు. మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ విషాద ఘటనపై సీఎం దేవేంద్ర ఫడణవీస్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రోడ్ల పక్కన, ప్రజలు తిరిగే ప్రాంతాల్లోని బావుల పరిస్థితి, వాటి వద్ద రక్షణ చర్యలపై తనిఖీ నిర్వహించాలని ఆదేశించారు. శుక్రవారం రాత్రి డిండోరి పట్టణంలోని శివాజీనగర్ ప్రాంతంలో ఓ విందుకు హాజరైన సునీల్ దత్ దర్గుడే (32) కుటుంబం కారులో వెనుదిరిగింది. ఈ నేపథ్యంలోనే అదుపు తప్పిన కారు.. రోడ్డు పక్కనున్న బావిలోకి దూసుకెళ్లింది. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు.. రెండు క్రేన్లు, గజ ఈతగాళ్ల సాయంతో కారును, అందులోని వారిని వెలికితీశారు. సునీల్ దర్గుడేతో పాటు ఆయన భార్య రేష్మా, ఆశా అనిల్ దర్గుడే (32)తో పాటు 11 ఏళ్ల బాలుడు, 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసున్న ఐదుగురు అమ్మాయిలు మృతి చెందినట్లు గుర్తించారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# పారదర్శకంగా ధాన్యం కొనుగోలు విధానం

**వాతావరణానికి అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు**

**రవాణా చెల్లింపుల్లో చర్యలు మ రింత వేగిరం**

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి**





**ప్రజా దీవెన, నల్లగొండ:** రాబోయే ర వి సీజన్ దాన్యం కొనుగోలు కేంద్రా లు క్షేత్రస్థాయి వాతావరణానికి అ నుగుణంగా ముందస్తు జాగ్రత్తలు విధిగా పాటించాలని జిల్లా గ్రామీ ణాభివృద్ధి శాఖ అధికారి వై.శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని, అన్ని పీపీసీ ల ను ఎత్తైన ప్రదేశాల్లో ఏర్పాటు చే యాలని సూచించారు. నల్లగొండ జిల్లాలో యాసంగి (రబీ) 2025- 2 6 సీజన్ ను దృష్టిలో పెట్టుకుని న ల్లగొండ జిల్లాగ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం వరి ధా న్యం కొనుగోలు కేంద్రాల (ప్రాజ) ని ర్వహణలో పారదర్శకత, వేగంతో పాటు రైతు సంక్షేమం లక్ష్యంగా ఒ క కీలక శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. నల్లగొండ టీటీడీసీలోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరం లో జరిగిన ఈ శిక్షణలో డిఆర్ డి ఓ అధికారి వై. శేఖర్ రెడ్డి సిబ్బంది కి, పిపిసి వీఓల అధ్యక్షురాళ్లకు వి ఓఏలకు సమగ్ర మార్గదర్శకత్వం అందించారు.

జిల్లా వ్యవసాయ రంగానికి బలమై న మద్దతు నిస్తూ ఈ సీజన్లో జి ల్లాలో ఇప్పటికే 25 మండలాల్లో 1 61 వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేయడం ద్వారా రై తులకు మరింత చేరువలో సేవలు అందుబాటులోకి తీసుకురావాల్సి న అవసరం ఉందని సూచించారు. రైతుల వివరాలు సీరియల్ నమో దు చేసి, ఫీూు ప్రమాణాల ప్రకారం తూకం వేయాలని అన్నారు. తేమ శాతం 17% లోపు ఉండాలని, శు భ్రమైన ధాన్యం మాత్రమే స్వీకరిం చాలని స్పష్టం చేశారు. రైతులకు లాభదాయక ధరలు అందించ డం లో భాగంగా గ్రేడ్ "ూ" -- రూ. 238 9, కామన్ గ్రేడ్ రూ. 2369 సన్న ధాన్యానికి అదనంగా రూ. 500 ప్రోత్సాహకం అందించాల్సి ఉం టుందని వెల్లడించారు.

అవసరమైన పత్రాలు తప్పనిసరి గా పరిగణలోకి తీసుకోవాలని, రైతులు ఆధార్, పట్టాదారు పా స్‌బుక్, బ్యాంక్ పాస్‌బుక్ జీరోక్స్ కాపీలు సమర్పించాలన్నారు. నిర్ది ష్ట తూకం విధానంలో భాగంగా ప్ర తి తూకం ముందు 20 కేజీల బా టుతో యంత్రం ఖచ్చితత్వం చూ పించడం తప్పనిసరి అన్నారు.

నాణ్యతే ప్రధాన లక్ష్యం ప్యాడీ క్లీ న ర్ ద్వారా శు భ్రపరిచిన ధాన్యం మా త్రమే కేంద్రానికి తీసుకురావాలని రై తులకు సూచించారు. నిర్వహణలో క్రమబద్ధత పాటించా లని, ఒక్క ఎకరాకు గరిష్టంగా 32 క్వింటాళు ,, కేంద్రంలో 150--200 బస్తాల నిల్వ పరిమితి, గన్ని బ్యా గుల వినియోగం, లెక్కలపై ప్రత్యేక దృష్టి సాధించాలని చెప్పారు. అదే విధంగా రవాణాతో పాటు చెల్లిం పుల్లో వేగం పెంచాల్సిన పరిస్థితు లను వివరించారు. ట్రక్ చిట్ ఆ ధారంగా వెంటనే ట్యాబ్ ఎంట్రీ చే యాలని, మరుసటి రోజే బిల్ స మర్పించాలని, రైతులకు చెల్లింపు ల్లో ఎటువంటి ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.

హమాలీ చార్జీలపై స్పష్టత ఇ వ్వా లని, క్వింటాకు రూ. 45 మాత్రమే తీసుకోవాలని, అదనపు వసూళ్లు పూర్తిగా నిషేధంలో ఉన్నందున జా గ్రత్తలు చర్యలు చేపట్టాలని తెలి పారు.కొనుగోలు కమిటీ సభ్యులు తమ బాధ్యతలను సమర్థంగా ని ర్వర్తించి పిపిసి లను విజయవం తంగా నడిపించాలని ఆదేశించా రు.ఈ శిక్షణ కార్యక్రమంలో అద నపు డి ఆర్ డి ఓ శ్రవణ్ కుమార్, జిల్లా మహిళా సమాఖ్య ప్రతిని ధు లు, డిపిఎంలు, ఏపిఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి సాగర్ మండలంలో పెండింగ్ ఫారెస్టు భూములకు త్వ రితగతిన డిఫామ్ పట్టాలివ్వాలి

**నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుం దూరు జయవీర్ రెడ్డి**



**ప్రజా దీవెన, నాగార్జున సాగర్:** నాగార్జునసాగర్ నియోజకవ ర్గం లోని తిరుమలగిరి సాగర్ మండ లంలో పెండింగ్ లో ఉన్న ఫారెస్టు భూములకు త్వరితగతిన డి -ఫా మ్ పట్టాలు ఇవ్వాలని నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి కోరారు. శనివారం నాగార్జునసాగర్ లోని విజయ వి హార్ లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖ ర్ తో నాగార్జునసాగర్ నియోజక వర్గ పరిధిలో తిరుమలగిరి సాగర్ మండలంలో పెండింగ్ భూముల స మస్యలపై నిర్వహించిన సమీక్ష స మావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమలగిరి సాగర్ మండలంలో దీర్ఘకాలిక భూ సమస్యలను పరి ష్కరించాలని కోరారు. గత 30 సం వత్సరాలుగా అటవీ భూములు సాగు చేసుకుంటున్న పేద రైతుల కు డి- ఫామ్ పట్టాలు ఇవ్వాలని, అసైన్మెంట్ భూముల పంపిణీ ప్రక్రి యను వేగవంతం చేయాలని కోరా రు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లా డుతూ ఫారెస్ట్ భూములకు డి-ఫా మ్ పట్టాలిచ్చే ప్రక్రియ కొనసాగుతు న్నదని, వెరిఫికేషన్ పూర్తయిన వెం టనే తగు చర్యలు తీసుకుంటామ ని తెలిపారు.ప్రభుత్వ భూముల పై ప్రస్తుతం ఉన్న వారిని గుర్తించేందు కు ప్రత్యేకంగా నాలుగు బృందాలు ఏర్పాటు చేశామని, గ్రామ స్థాయి లో సర్వే నిర్వహించి, గ్రామ-సభల ద్వారా ధృవీకరణ చేపడుతున్నా మని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 12,000 ఎ కరాల భూమి సర్వే పూర్తయింద న్నారు.సర్వే నంబర్ల ఆధారంగా రి కార్డులు సిద్ధం చేస్తున్నామని వి వరించారు. రైతుబంధు వంటి ప థకాలు దుర్వినియోగం జరగకుం డా కట్టుదిట్టమైన చర్యలు తీసు కు న్నామని తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖా స్తుల్లో రెవెన్యూ సంబంధిత సమ స్యలను పరిష్కరించడంలో చొరవ తీసుకోవడం జరిగిందని చెప్పారు. ఫారెస్టు భూములకు సంబంధించి రెవెన్యూ అధికారులు, సిబ్బంది త్వరితగతిన వెరిఫికేషన్ పూర్తి స మస్య పరిష్కారానికి చర్యలు తీ సుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి జా నారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రె విన్యూ అదనపు కలెక్ట ర్ జే. శ్రీని వాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ తు మ్మల పల్లి శేఖర్ రెడ్డి, జిల్లాగృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జ డ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లిం గారెడ్డి, తిరుమలగిరి సాగర్ తహ సిల్దార్ అనిల్ తదితరులు పాల్గొ న్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

**ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలి**

**సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ మనోజ్**




**ప్రజా దీవెన.... తుంగతుర్తి:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను తల్లిదండ్రులు విధిగా చేర్పించాలని రావులపల్లి సర్పంచ్ చింతకుంట్ల మనోజ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ గ్రామంలో నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాం లను ప్రభుత్వం అందిస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సియం సహాయ నిధి చెక్కు అందజేత



శాలిగౌరారం, ఏప్రిల్ 4 శాలిగౌరారం మండలం బైరవునిబండ గ్రామంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో సియం సహాయ నిధి నుండి 60 వేల రూపాయల చెక్కును ఎలకంటి పుష్పమ్మ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దండ అశోక్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరిగె శంభయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పడాల శంకరయ్య, శివాలయ చైర్మన్ దండ యాదగిరి రెడ్డి, యూత్ గ్రామ శాఖ అధ్యక్షులు వాడపల్లి రాజు, మాజి గ్రామ శాఖ అధ్యక్షులు ఈదులకంటి శంకర్, వార్డు సభ్యులు లక్ష్మణాచారి, దండ విద్యా సాగర్ రెడ్డి, రాంబాబు, జాని, అప్పారెడ్డి, వాడపల్లి జాని, దండ మహేందర్ రెడ్డి, ఈలకంటి నారాయణ రెడ్డి, వాడపల్లి సైదులు, పడాల యాదయ్య, వల్లదుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లాజైలులో ప్రత్యేక వై ద్య శిబిరం



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముం దుచూపుతో రూపుదిద్దుకున్న "ప్ర జాపాలన ప్రగతి -- 99 రోజుల కా ర్యాచరణ"లో భాగంగా జైళ్లను కే వలం శిక్షా కేంద్రాలుగా కాకుండా ఆ రోగ్య, పునరావాస కేంద్రాలుగా మార్చే దిశగా ఒక స్ఫూర్తిదాయక అడుగు పడింది. ఆదిశలో జిల్లా కా రాగారంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరం ఒక ఆదర్శంగా నిలి చిందని చెప్పవచ్చు. భవిష్యత్తు దృష్టితో రూపొందించిన ఈ కార్యక్రమం డైరెక్టర్ జనరల్ ఆ ఫ్ ప్రిజన్స్ మార్గదర్శకత్వంలో ఇం డియన్ మెడికల్ అసోసియేషన్ నీ లగిరి శాఖ సహకారంతో నిర్వహిం చబడింది. జిల్లా కారాగారం పర్య వేక్షణ అధికారి కూన ఆనందరావు నాయకత్వంలో కారాగార వైద్య అ ధికారి డా. సట్టు కిరణ్ కుమార్ స మన్వయంతో ఈ శిబిరం సజావు గా సాగింది. ఈ శిబిరం ప్రత్యేకత ఏమిటంటే ఖై దీల ఆరోగ్యాన్ని సమగ్రంగా పరిశీ లించడం. కేవలం సాధారణ పరీ క్ష లతో ఆగిపోకుండా, భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే విధంగా నిపుణుల బృం దం పనిచేసింది. కంటి వైద్యులు, మానసిక నిపుణులు, జుచీ స్పెష లిస్టులు, ఎముకల వైద్యులు, స్త్రీల ఆరోగ్య నిపుణులు వంటి విభిన్న రంగాల డాక్టర్లు కలిసి ఖైదీలకు పూ ర్తి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు, మందుల పంపిణీ కూడా జరిగింది. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్య బృందం సేవాభావం ప్రత్యేకంగా ని లిచింది. ప్రతి ఖైదీ ఆరోగ్య స్థితిని శ్రద్ధగా పరిశీలించి, వారికి అవస ర మైన చికిత్స మార్గాలను సూ చిం చారు. ఇది ఖైదీలలో నమ్మకాన్ని పెంచడమే కాకుండా, వారి జీవితా ల్లో ఒక కొత్త ఆశను నింపింది. ఈ కార్యక్రమం విజయవంతం కా వడంలో జైలర్ శ్రీ బాలకృష్ణ కీలక పాత్ర పోషించారు. డిప్యూటీ జైల ర్లు, మెడికల్ సిబ్బంది, పోలీసు సి బ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ఈ శిబిరాన్ని విజయవం తం చేశారు.అధికారుల మాటల్లో -- "జైలు గోడల మధ్య కూడా ఆరో గ్య హక్కు ప్రతి వ్యక్తికీ అందాలి" అ నే భావనను ఈ కార్యక్రమం బలం గా ప్రతిబింబించింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలు, పునరావాస కార్యక్రమాలు మరిం త విస్తరించబడతాయని వారు తె లిపారు.

## పురుగుల మందు డబ్బతో రైతుల ఆందోళన...



**ప్రజా దీవెన ,కోదాడ:** మున్సిపల్ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన రైతులు మల్లు వెంకట్ రెడ్డి, మల్లు సైదిరెడ్డి, మల్లు యేసు రెడ్డి , వారి కుటుంబ సభ్యులు పురుగుల మందు డబ్బతో ఆందోళనకు దిగారు.శ్రీరంగాపురం గ్రామ శివారులో తాము సాగు చేసుకుంటున్న మూడు ఎకరాల పొలంలో చేతికొచ్చిన పంటను అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌తో తొక్కించారని వారు ఆరోపించారు.ఈ ఘటన లో వెనుక బిక్షమా రెడ్డి ఉన్నాడని పేర్కొంటూ, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా పంటను నాశనం చేశాడని బాధిత రైతులు వాపోయారు.ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మరో రెండు రోజుల్లో చేతికోచ్చే పోలాన్ని డాక్టర్లతో ధ్వంసం చేసిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతులు పురుగుల మందు డబ్బల తో నిరసన వ్యక్తం చేశారు. ఇప్పుడు చేతికి వచ్చిన పంట పొలాన్నే తొక్కించారు ఎవరూ లేని సమయంలో మాపై కూడా దాడులు చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి పంట పొలాన్ని ట్రాక్టర్లతో తొక్కించిన వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ దాడులకు భయపడదు

**తెలంగాణ రాష్ట్ర సాధకుడు బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ శ్రేణుల దాడులను ఖండిస్తున్నాం**

**సూర్యాపేట మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్**

**గుజ్జ దీపికా యుగంధర్ రావు**



**ప్రజా దీవెన తుంగతుర్తి. :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, గజ్వేల్ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నా మనీ సూర్యాపేట జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకపక్క ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మరలించేందుకు కాంగ్రెస్ నాయకులు ఇలాంటి చౌకబారు పనులకు పాల్పడడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజా రాజ్యం, ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ కాలం గడుపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చుతున్నాడనీ అన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేత క్యాంపు కార్యాలయంపైనే దాడులు జరుగుతున్నాయంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు. శాంతి భద్రతలు కేసీఆర్ పాలనలో ఏ విధంగా ఉండేవో నేటి కాంగ్రెస్ పాలనలో ఏ విధంగా ఉందో జరుగుతున్న సంఘటనలు బట్టి చెప్పవచ్చని అన్నారు. పోలీసులు ప్రజల ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సింది పోయి , అధికార కాంగ్రెస్ నాయకులకు కొమ్ముకాయడం విడ్డూరం గా ఉందని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన గాడి తప్పిందని రానున్న కాలంలో తిరిగి కెసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని అన్నారు. అరాచక వాదులకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న బి ఆర్ ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా సాధించాడో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని ఇలాంటి చిల్లర పనులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. రానున్న కాలంలో రాష్ట్ర ప్రజలు తగిన సమయంలో తగిన రీతిలో కాంగ్రెస్ పాలకులకు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



శాలిగౌరారం ఏప్రిల్ 4. టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు కొడంగల్ పర్యటన సందర్భంగా శాలిగౌరారం లోని బి ఆర్ ఎస్ నాయకులను శాలిగౌరారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. శాలిగౌరారం పోలీస్ స్టేషన్ లో మధ్యాహ్నం వరకు నిర్భందించి తరువాత వదిలి వేశారు.తమ ముందస్తు అరెస్ట్ అక్రమమని పలువురు విమర్శించారు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA

# నల్లగొండ రింగురోడ్డు నిర్మాణంలో అడుగడుగునా అవకతవకలు

**నాసిరకం మెటీరియల్ తో నిర్మిస్తున్న రోడ్డు పై విచారణ చేపట్టాలి**

**మంత్రి, అధికారుల మద్దతుతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు**

**నల్లగొండ బీజేపీ జిల్లా అధ్యక్షు డు నాగం వర్షిత్ రెడ్డి**





**ప్రజా దీవెన, నల్లగొండ:** నల్లగొండ పట్టణంలో నూతనంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తు న్న బైపాస్ రోడ్డు నిర్మాణంలో అడు గడుగునా అవకతవకలు జరుగు తున్నాయని భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆరోపించారు. నాసిరకం పనులతో నిర్మిస్తున్న రో డ్డును శనివారం బిజెపి జిల్లా అ ధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి నేతృత్వంలోని బిజెపి బృందం క్షే త్రస్థాయిలో పరిశీలించింది. రూ. 530 కోట్ల ప్రాజెక్టులో భారీగా దోపిడీ జరుగుతుందని స్థానిక మం త్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్లు భ వనాల శాఖ మంత్రిగా ఉ ండి రోడ్డు నిర్మాణంలో అవినీతి పాల్పడడం, నిబంధనలకు విరుద్ధంగా సాగుతో న్న నిర్మాణ పనులను పట్టించుకో కుండా కమిషన్లకు కక్కుర్తి పడి ని బంధనలకు తిలోదకాలు ఇస్తున్నా రని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అత్యంత నాసిరంగా ఎన్ హెచ్ ని బంధనలను పాతరేస్తూ పనులు సాగుతున్నప్పటికీ ప్రభుత్వం స్థాని క మంత్రి, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మంత్రి, అధికా రు లు కాంట్రాక్టర్ కు వత్తాసు పలుకు తూ ఎర్రమట్టి నేలల నుంచి కాకుం డా చెరువుల నుండి వదులు మట్టి తెచ్చి రోడ్డు నిర్మించడంతో ప్రమా ణాలకు తిలోదకాలు ఇచ్చి నాసి ర కంతో నిర్మించడంతో ఎక్కువ కాలం ఉండక రోడ్డు మీద ప్రయాణించే ప్ర యాణికులు ఇబ్బందులు ఎదుర్కో వాల్సి ఉంటుందని వివరించారు. ఖచ్చితంగా గ్రావెల్( ఎర్రమట్టి) తో నిర్మాణం చేయాలనే నిబంధన ఉ న్నా కాంట్రాక్టర్ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుంటే అధికారులు అటు వైపే కన్నెత్తి చూడకూడా వ త్తాసు పలుకుతున్నారని చెప్పారు. పూర్తిగా నల్లరేగడి, ఒండ్రుమట్టి, బంకమట్టి, చవుడు, సుద్ద మట్టితో నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టు సంస్థపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ఈ మట్టితో రోడ్డు నిర్మిస్తే నాలుగు రో జులకే గుంతలు పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఇది జాతీయ ఉపరితల రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధమని గుర్తు చేశారు. రోడ్డు నిర్మాణనికి వాడు తోన్న నాణ్యత లేని మట్టిని చెరు వులు, కాలువలు, రిజర్వాయర్ల నుంచి కాంట్రాక్టర్ కొల్లగొడుతు న్నాడని ఆరోపించారు.కంచనపల్లి, దోమలపల్లి, పానగల్ ఉదయ స ముద్రం, బుద్ధారం, అనంతారం, సాగర్ రోడ్డులో ఉన్న చెరువుల నుంచి మట్టి దందా చేసి పర్యావ ర ణానికి నష్టం చేసిన కాంట్రాక్ట్ సంస్థ పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.దాదాపు 2 లక్షల టిప్పర్ల మట్టి మాయం చేశారని, కాంట్రాక్టర్ కొల్లగొట్టిన మట్టి విలువ దాదాపు రూ. 140 కోట్ల పైమాటే ఉంటుం దని వివరించారు. దాదాపు 40 నుంచి 50 పీట్ల మేర గోతులు త వ్వి మరి మట్టిని తరలించినప్పటికీ

ఇంత జరుగుతున్నా ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ, పోలీస్ యం త్రాంగాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్య వహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

చెరువుల్లో పూడిక తీసినా ఐదు ఫీ ట్ల వరకే తవ్వాలనే నిబంధన ఉన్న ప్పటికీ ఆ తవ్విన మట్టిని రైతు ల కు పొలాల్లో పోసుకోవడానికి ఉచి తంగా ఇవ్వాలనే నిబంధన ఉన్నా పట్టించుకోని వ్యవహారం కొనసాగు తుందని అన్నారు. మట్టి దందాను అడ్డుకున్న యువకులపై కేసులు న మోదు చేసి డీటీసీకి తీసుకెళ్లి మరీ వేధించారని, పానగల్ రిజర్వా య ర్ వద్ద మట్టిని తరలిస్తుండగా అ డ్డుకున్న దళిత యువకులపై అక్ర మ కేసులు పెట్టించిన మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే రాష్ట్ర ప్ర భుత్వం బర్త్ ఆఫ్ చేయాలని డి మాండ్ చేశారు. చెరువులు, రి జర్వాయర్ లో 40-50 ఫీట్ల తవ్వ కాల కారణంగా అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గుర్తు చేశారు. చెరువు మట్టి రోడ్డు ని ర్మాణానికి వాడటంతో నాణ్యత లే క నాలుగు రోజులకే రోడ్డు పాడ య్యే అవకాశం ఉందన్నారు. గుం తలు పడి ప్రమాదాలు జరిగి వా హనదారుల ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. ఇన్ని అ వకతవకలు జరుగుతుంటే మంత్రి, అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఉన్న మతలబు ఏంటని ప్ర శ్నించారు. నల్లగొండ ప్రజల ప్రా ణాలతో చెలగాటం ఆడుతోన్న మంత్రిని బర్తరఫ్ చేయాలన్నారు . సంబంధిత అధికారులను డిస్మిస్ చేయాలని, 14 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణంలోనే ఈస్థాయి-ంలో అ వి నీతి జరిగితే మిగతా పనుల్లో ఇం కెంత అవినీతి జరుగుతుందో అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కా ర్యవర్గ సభ్యులు మాధగోని శ్రీని వాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యద ర్శులు పోతేపాక లింగస్వామి, కం చర్ల విద్యాసాగర్ రెడ్డి, కార్పొరేటర్లు దాసరి సాయి, రామగిరి అఖిల్ రా వు, వంగూరి రాఖి, జిల్లా నాయకు లు ఫకీర్ మోహన్ రెడ్డి, చింతా ము త్యాలరావు, దాసోజు యాదగిరా చారి, గాలి శ్రీనివాస్, ఆవుల మ ధు, ఆకునూరి సత్యనారాయణ, పాలకూరి రవి, చింతా శివరామకృ ష్ణ,పాశం శ్రీనివాస్ రెడ్డి, మేకల అ నిల్, గడ్డం శాంతి స్వరూప్ తదిత రులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్ సాధికారతకు తెలంగాణ మరో ముందడుగు

**నైపుణ్య శిక్షణతో స్వయం ఉపాధికి మార్గం...**

**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**



**హైదరాబాద్ :** ట్రాన్స్‌జెండర్‌ల సామాజిక, ఆర్థిక సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ట్రాన్స్‌జెండర్‌లకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని శనివారం హైద్రాబాద్ లోని గచ్చిబౌలి లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ ఇనిస్టిట్యూట్ లో ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవప్రదమైన జీవనం అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, మెట్రోలో సెక్యూరిటీ గార్డులుగా ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు గుర్తుచేశారు.ఇప్పుడు స్వయం ఉపాధికి దోహదపడేలా మూడు ముఖ్య రంగాల్లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కార్ డ్రైవింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, డ్రోన్ పైలట్ శిక్షణల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించనున్నామని పేర్కొన్నారు.మారుతి డ్రైవింగ్ స్కూల్ సహకారం తో ద డ్రైవింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.డ్రోన్ టెక్నాలజీ ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోందని, ఫోటోలు, వీడియోలు చిత్రీకరణతో పాటు వ్యవసాయంలో పిచికారీ, వివాహాలు మరియు ఇతర ఈవెంట్‌లలో విస్తృతంగా వినియోగం పెరిగిందని మంత్రి వివరించారు. ఈ శిక్షణతో ట్రాన్స్‌జెండర్‌లు భవిష్యత్ టెక్నాలజీ రంగంలో ముందుకు సాగవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 91 మంది ట్రాన్స్‌జెండర్‌లు లబ్ధి పొందనుండగా, రూ.17.72 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.మా ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సహాయం చేయడం మాత్రమే కాదు, అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా ముందుకు సాగుతోంది. వాగ్దానాలు కాదు, అమలు ద్వారా నమ్మకం కల్పిస్తాం అని మంత్రి స్పష్టం చేశారు. ట్రాన్స్‌జెండర్‌లు సమాజంలో సమాన హక్కులతో ముందుకు సాగాలని, వారిని ఓటర్లుగా కాకుండా భాగస్వాములుగా గుర్తిస్తున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, ఆర్థిక బలం ద్వారా నిజమైన అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ట్రాన్స్‌జెండర్ సమాజానికి మంత్రి అడ్లురి సందేశం ఇస్తూ, “మీ ప్రతిభే మీ భవిష్యత్తు. శిక్షణను అవకాశంగా మలచుకుని స్వయం ఉపాధితో ఆత్మగౌరవ జీవితం సాధించండి. ప్రభుత్వం మీ వెన్నంటే ఉంటుంది” అని పిలుపునిచ్చారు.తెలంగాణ మోడల్ ప్రత్యేకత అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం, నైపుణ్యాభివృద్ధి ద్వారా స్థిర జీవనోపాధి అందించడం, సామాజిక సమానత్వానికి ప్రాధాన్యం ఇవ్వడం అని పేర్కొన్నారు.ట్రాన్స్‌జెండర్ అభివృద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, పి డ్బ్యూ డి ఎస్ ఓ టి జి పి డైరెక్టర్ శైలజ, ఎన్ ఐ టి హెచ్ ఎం డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వెంకట రమణ, తెలంగాణ రాష్ట్ర ఏవియేషన్ అకాడమీ సెక్రటరీ ఓ సి ఈ ఓ కెప్టెన్ ఎస్.ఎన్. రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన అంటే ప్రజాప్రతినిధుల అక్రమ అరెస్టులా?



**శాలిగౌరారం, ఏప్రిల్ 4** ప్రజాపాలన అంటే ప్రజల గొంతు వినిపించే ప్రజాప్రతినిధులను, ప్రజాస్వామ్య వాదులను అక్రమంగా అరెస్టు చేయడం కాదని శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏమిరెడ్డి నర్సిరెడ్డి గారు పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఎంత అణచివేయాలని చూసినా ప్రజల గొంతు మరింత బలంగా వినిపిస్తుందని, చెరసాలలో బంధించినా విప్లవాలు అణచివేయలేమని హెచ్చరించారు. ప్రభుత్వం ఇస్తామన్న ఆరు గ్యారెంటీలలో భాగంగా 420 హామీల్లో ఏ ఒక్కటి కూడా సరిగా అమలు చేయకపోగా, చేయమని అడిగిన వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ఈ పద్ధతి చాలా హేయమైన చర్యని ఖండించారు. ప్రభుత్వం తన విధులను నిర్వర్తించాలని, ప్రజల గొంతు వినిపించే ప్రజాప్రతినిధులను, ప్రజాస్వామ్య వాదులను అక్రమంగా అరెస్టు చేయరాదని, ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని కోరుతున్నారు.

## కాంగ్రెస్ నాయకుల పిరికి పందల దాడి అమానుషం



**శాలిగౌరారం ఏప్రిల్ 4.** తెలంగాణ రాష్ట్ర కార్యసాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ గారి గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన పిరికిపంద దాడినీ శాలిగౌరారం మండల బిఆర్ఎస్వి నాయకులు ఇంద్రకంటి రమేష్ తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ గారి సొంత నియోజకవర్గంలోనీ క్యాంప్ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ శాలిగౌరారం లో విలేఖరులతో మాట్లాడుతూ.. గజ్వేల్‌లో కేసీఆర్ గారి క్యాంపు ఆఫీస్‌పై కాంగ్రెస్ గూండాలు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పింది, కాంగ్రెస్ గుండాల అరాచకాలకు అడ్డుఅదుపు లేకుండా పోయింది... రాష్ట్రంలో గత రెండేళ్లుగా కాంగ్రెస్ నాయకులు ఏదో ఒక రకంగా అరాచకాలు సృష్టిస్తూ గందరగోళం చేస్తున్నారు.. ఉద్యమ నాయకుడు, రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్ గారి క్యాంపు కార్యాలయంపైనే దాడులు చేసారంటే రాష్ట్రమంతా ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవాలి... పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా మారి ఇలాంటి సంఘటనలకు వత్తాసు పలకడం దుర్మారం చర్య అన్నారు. ఎన్ని అరాచకాలు అడ్డంకులు సృష్టించినా బిఆర్ఎస్ పార్టీగా ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలను ధీటుగా ఎదుర్కొనేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం..

## కాలేజీ బిల్డింగ్ పై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం



**ప్రజా దీవెన,కోదాడ :** పట్టణంలో హృదయ విదారక సంఘటన చోటు చేసుకుంది పట్టణంలోని స్థానిక కిడ్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సివిల్ ఇంజనీర్ ఫైనల్ ఇయర్ చదువుతున్న బూరుగు మైన (22) అనే విద్యార్థిని కళాశాల భవనం అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది ఈ ఘటనలో ఆమె తలకు కాళ్లకు త్రీవర గాయాలు కావడంతో తోటి విద్యార్థులు కళాశాల సిబ్బంది వెంటనే స్పందించి సమీపంలో ఉన్న ఒక ప్రైవేట్ హాస్పటల్ కు తరలించారు ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు అత్యవసర మెరుగైన చికిత్స అవసరమని తెలుపగా విద్యార్థిని హైదరాబాదు తరలించినట్టు సమాచారం విద్యార్థిని ఇలాంటి నిర్ణయం తీసుకోవటానికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియ రాలేదు వ్యక్తిగత సమస్యల చదువుల ఒత్తిడా లేదా ఇతర కారణాలై ఉండవచ్చని అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు మైనాది సొంత గ్రామం ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన మైన ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది విద్యార్థులు ఈ ఘటనతో త్రీవ షాకు గురైనారు ఘటనపై సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి అన్నీ కోణాలలో విచారణ జరుగుతున్నారు విద్యార్థులపై పెరుగుతున్న మానసిక ఒత్తిడి వ్యక్తిగత సమస్య ఇలాంటి ఘటనలకు దారి తీస్తున్నాయి అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి విద్యాసంస్థలు తల్లిదండ్రులు విద్యార్థుల మానసిక స్థితిపై మరింత శ్రద్ధ చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు

## నాణ్యత లేని మట్టితో రింగురోడ్డు నిర్మా ణం

**బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అ ధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్**



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్ల గొండ పట్టణంలో నూతనంగా నిర్మి స్తున్న బైపాస్ రోడ్డు పనుల్లో తీవ్ర అవినీతి జరుగుతోందని, నాణ్యత లేని మట్టితో రోడ్డు నిర్మాణం చేప డుతున్న కాంట్రాక్టర్‌పై వెంటనే కఠి న చర్యలు తీసుకోవాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్ర తినిధి పాలకూరి రవిగౌడ్ డిమాం డ్ చేశారు. శనివారం నిర్మాణంలో ఉన్న బైపాస్ రోడ్డుపై బైఠాయించి వినూత్న తరహాలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాలకూరి రవిగౌడ్ మాట్లాడుతూ అధికారుల పర్యవేక్షణలోపం, కాంట్రాక్టర్ల స్వా ర్థం వెరసి ప్రజాధనం వృథా అవు తోందని మండిపడ్డారు. రోడ్డు నిర్మా ణానికి వాడాల్సిన నాణ్యమైన మె టీరియల్‌కు బదులుగా, కేవలం మ ట్టితోనే నింపేస్తున్నారని ఆయన ఆ రోపించారు. ప్రస్తుతం జరుగుతు న్న రోడ్డు పనులపై ఉ న్నతాధికారు లు విచారణ జరిపి, నాణ్యత పరీక్ష లు నిర్వహించాలన్నారు. నిబంధ నలకు విరుద్ధంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాల ని డిమాండ్ చేశారు.ప్రజల పన్నుల రూపంలో వచ్చే కోట్ల రూపాయల ను ఇలా నాసిరకం పనులతో వృ థా చేయడాన్ని సహించేది లేదని హెచ్చరించారు.

# రాయల్స్ ఉత్కంఠ విజయం

## జురెల్, బిష్ణోయ్ విజృంభణ



అహ్మదాబాద్: ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య పోరు అభిమానులకు పసందైన విందు అందించింది. ఆఖరి బంతి వరకు నువ్వానేనా అన్నట్లు సాగిన పోరులో గుజరాత్‌పై రాజస్థాన్‌దే పైచేయి అయ్యింది. రాయల్స్ నిర్దేశించిన 211 పరుగుల లక్ష్యఛేదన కోసం ఆఖరి ఓవర్‌లో విజయానికి 11 పరుగులు అవసరమైన దశలో గుజరాత్ నాలుగు పరుగులు చేసి వికెట్ కోల్పోయి ఓటమి వైపు నిలిచింది. తుషార్ దేశ్‌పాండే సమయోచిత బౌలింగ్‌తో రాజస్థాన్ 6 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. ఛేదనలో ఓపెనర్ సాయి సుదర్శన్(44 బంతుల్లో 73, 9ఫోర్లు, 3సిక్స్‌లు) బాధ్యాతాయుత అర్ధసెంచరీతో ఆకట్టుకోగా, సహచరుల నుంచి సహకారం కరవైంది. బట్లర్(26), కెప్టెన్ రషీద్‌ఖాన్(24), రబాడ(23 నాటౌట్) పోరాడినా ఆఖరి మెట్టుపై గుజరాత్ బోల్తా కొట్టింది.

భారీ లక్ష్యఛేదనలో గుజరాత్‌కు మెరుగైన శుభారంభం దక్కింది. గిల్ గైర్హాజరీలో అరంగేట్రం ప్లేయర్ కుమార్ కుశాగ్ర(18)తో కలిసి సుదర్శన్ సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. రాయల్స్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ సుదర్శన్ 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో విజృంభించాడు. అయితే మిడిలార్డర్‌లో ఫిలిప్స్(3), సుందర్(4), తెవాటియా(12), షారుఖ్‌ఖాన్(11) స్థాయికి తగ్గ ఆటతీరు కనబర్చలేకపోయారు. ఇంప్యాక్ట్ ప్లేయర్ రవి బిష్ణోయ్(4/41) నాలుగు కీలక వికెట్లు తీసి గుజరాత్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. అంతకుముందు ధృవ్ జురెల్(42 బంతుల్లో 75, 5ఫోర్లు, 5సిక్స్‌లు), జైస్వాల్(55) అర్ధసెంచరీలతో రాజస్థాన్ 20 ఓవర్లలో 210/6 స్కోరు చేసింది. జురెల్ తన ట్రేడ్‌మార్క్ షాట్లతో అలరిస్తూ జట్టు భారీ స్కోరుకు కారణమయ్యాడు. రబాడ(2/42) ఆకట్టుకున్నాడు.

### సంక్షిప్త స్కోర్లు

రాజస్థాన్: 20 ఓవర్లలో 210/6(జురెల్ 75, జైస్వాల్ 55, రబాడ 2/42, అశోక్ 1/37), గుజరాత్: 20 ఓవర్లలో 204/8(సుదర్శన్ 73, బట్లర్ 26, బిష్ణోయ్ 4/41, దేశ్‌పాండే 1/24)

# ఢిల్లీ చేతిలో ముంబై చిత్తు!

## 6 వికెట్ల తేడాతో ముంబైపై గెలుపు

## వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం






ఢిల్లీ జట్టును సమీర్ రిజ్వి మరోసారి ఆదుకున్నాడు. మొదటి మ్యాచ్‌లో లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 70 పరుగులు చేసి అజయంగా నిలిచి జట్టును గెలిపించిన రిజ్వి.. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 90 (7 ఫోర్లు, 7 సిక్సులు) పరుగులు చేసి జట్టుకు రెండో విజయాన్ని అందించాడు. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఢిల్లీకి 163 పరుగుల టార్గెట్‌ను సెట్ చేసింది. 18.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి టార్గెట్‌ను ఫినిష్ చేసింది ఢిల్లీ. ఛేజింగ్‌లో ఢిల్లీకి మొదట్లోనే పెద్ద షాక్ తగిలింది. ఓపెనర్ కేఎల్ రాహుల్ (1), నితీష్ రానా (0) తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. దీంతో రిజ్వి, నిస్సంకా 44 (6 ఫోర్లు, 1 సిక్స్) స్కోర్ బోర్డును పరుగులు పెట్టించే బాధ్యతను తమపై వేసుకున్నారు. వీరిద్దరు కలిసి 67 పరుగుల పార్ట్‌నర్‌షిప్ నెలకొల్పారు. నిస్సంకా ఔట్ అయిన తర్వాత.. రిజ్వి మరింత దూకుడుగా ఆడాడు. దీంతో ఓడిపోతుందా అనే సందేహం నుంచి ఈజీగా చేజింగ్ చేసే దిశకు రిజ్వి మ్యాచ్‌ను మలుపుతిప్పేశాడు. ముంబై బౌలర్లలో సాంట్నర్, కార్బిన్ బాష్, దీపక్ చాహర్ చెరో వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ముంబై.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 162 పరుగులు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ 51 (3 ఫోర్లు, 2 సిక్సులు), రోహిత్ శర్మ 35 (5 ఫోర్లు, 1 సిక్సు) మినహా మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. యువ పేసర్ ముఖేష్ కుమార్ ఆరంభంలోనే ర్యాన్ రిక్కల్‌టన్ (9), తిలక్ వర్మ (0) వికెట్లను పడగొట్టాడు. ఆ తర్వాత రోహిత్ శర్మతో కలిసి కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జట్టు స్కోర్ బోర్డును పరుగులు పెట్టించే ప్రయత్నం చేశారు. కానీ అక్షర్ పటేల్ వీరిద్దరి పార్ట్‌నర్‌షిప్‌కు బ్రేక్ వేశాడు. రోహిత్‌ను 10వ ఓవర్‌లో పెవీలియన్‌కు పంపాడు. ఈ పిచ్ పై పటిష్టమైన ముంబై ఇండియన్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి కేవలం 162 పరుగులు మాత్రమే చేసింది. ఢిల్లీ బౌలర్లు మొదట్నుంచీ కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేశారు. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ముంబై ఇండియన్స్ బ్యాటర్లు భారీ స్కోరు చేయకుండా అడ్డుకోవడంలో సక్సెస్ అయ్యారు. ముంబై ఇండియన్స్ తరఫున కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీ సాధించాడు. సూర్య 36 బంతుల్లో 51 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ లో 3 ఫోర్లు, రెండు సిక్సర్లు వచ్చాయి. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 26 బంతుల్లో 35 పరుగులు చేశాడు. ఢిల్లీ జట్టు ఐదుగురు బౌలర్లు వికెట్లు తీశారు. 18 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన దశలో మరో ఓపెనర్ రోహిత్ శర్మకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జత కలిశాడు. వీరిద్దరూ ఆచితూచి ఆడూతు చెత్త బంతులను బౌండరీలకు తరలించారు. వీరిద్దరి మధ్య 53 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. రోహిత్ శర్మ 26 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 35 పరుగులు చేశాక అక్షర్ పటేల్ బౌలింగ్ లో ఔటయ్యాడు. మరోవైపు సూర్యకుమార్ 36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 51 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లుంగి ఎంగిడి బౌలింగ్ లో వికెట్ల ముందు దొరికిపోయాడు. చివర్లో నమన్ ధీర్ 21 బంతుల్లో 28 పరుగులు చేశాడు. నమన్ ధీర్ సైతం స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయలేకపోయాడు. మరోవైపు ఆల్ రౌండర్ మిచెల్ సాంట్నర్ 13 బంతుల్లో 18 పరుగులు చేయగా, కార్బిన్ బాష్ 4 బంతుల్లో 11 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. లేకపోతే ముంబై 150 మార్క్ చేరడం కూడా కష్టమయ్యేదే. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ముకేష్ కుమార్ 3 ఓవర్లలో 26 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. మిగతా బౌలర్లు లుంగీ ఎన్గిడి, అక్షర్ పటేల్, విపరాజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ పడగొట్టారు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో స్టార్ బ్యాటింగ్ లైనప్ ఉన్నప్పటికీ ముంబై భారీ స్కోరు చేయలేకపోయింది. అనంతరం సూర్యకుమార్ కూడా ఔట్ అవ్వడంతో జట్టు పీకల్లోతు కష్టాల్లోకి వెళ్లింది. ఆఖర్లో నమన్ ధిర్ 28 (2 ఫోర్లు, 1 సిక్స్), సాంట్నర్ (18లి) పరుగులు చేయడంతో జట్టు స్కోర్ 162కి చేరుకుంది. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ 2 వికెట్ల పడగొట్టగా.. అక్షర్ పటేల్, నటరాజన్, విప్రాజ్ నిగమ్, ఎంగిడి చోరో వికెట్ తీసుకున్నారు. 163 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్ కేఎల్ రాహుల్(1) మరోసారి నిరాశపర్చగా.. నితీష్ రాణా(0) రనౌటయ్యాడు. 7 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ జట్టును పాతుమ్ నిస్సంకతో కలిసి సమీర్ రిజ్వీ ఆదుకున్నాడు. స్లోగా ఉన్న వికెట్‌పై ఆచితూచి ఆడిన ఈ జోడీ ఆ తర్వాత ఎదురుదాడికి దిగింది. ముఖ్యంగా సమీర్ రిజ్వీ భారీ సిక్సర్లతో ముంబై బ్యాటర్లపై విరుచుకుపడ్డాడు. పాతుమ్ నిస్సంక ఔటైనా.. డేవిడ్ మిల్లర్ సాయంతో సెంచరీ దిశగా సాగాడు. తనదైన విధ్వంసంతో మ్యాచ్‌ను ముంబై నుంచి లాగేసుకున్నాడు. విజయం ముంగిట బోష్ బౌలింగ్‌లో రిజ్వీ ఔటైనా.. స్టబ్స్‌తో కలిసి మిల్లర్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.



# నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్‌నా?

## నాగ్స్‌ను రివర్స్‌లో ప్రశ్నించిన విరాట్

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఏ జట్టైనా అత్యధికంగా నలుగురు ఓవర్సీస్ (ఫారిన్) ప్లేయర్లతోనే బరిలోకి దిగాలి. అంతకంటే ఒక్క ప్లేయర్‌ను కూడా మ్యాచ్‌లో ఆడేందుకు అనుమతించరు. ఐపీఎల్‌లో ఫారిన్ ప్లేయర్ల విషయంలో ఉన్న నిబంధన ఇది. ఈ రూల్ తొలి సీజన్? నుంచే కొనసాగుతూ వస్తోంది. అయితే ప్రస్తుత సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మాత్రం ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో ఆడుతోందని సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. దీనిపై బెంగళూరు కమెడియన్ మిస్టర్ నాగ్స్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని వివరణ అడిగాడు. కొంతకాలంగా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టీమ్‌ఇండియాకు మ్యాచ్‌లు లేని సమయంలో లండన్‌కు వెళ్లిపోతున్నాడు. అతడు కుటుంబంతో కలిసి అక్కడే ఉంటున్నాడు. భార్య అనుష్క శర్మ, పిల్లలతో కలిసి విరాట్ లండన్ వీధుల్లో చక్కర్లు కొడుతున్న వీడియోలు సైతం అప్పుడప్పుడు సోషల్ మీడియాలో వస్తుంటాయి. దీంతో విరాట్ ఎక్కువగా సమయం లండన్‌లోనే గడుపుతుండడంతో అతడు ఓవర్సీస్ ప్లేయర్ ఆయిపోయాడంటూ ఫ్యాన్స్ ఫన్నీగా మీమ్స్ చేస్తున్నారు. అందుకే ఆర్సీబీ ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో బరిలోకి దిగుతుందంటూ సెటైర్లు పేలుస్తున్నారు. దీని గురించే ఆర్సీబీ ఇన్‌సైడర్ షో లో విరాట్‌ను నాగ్స్ అడిగాడు. 'ఆర్సీబీ టీమ్ ఐదుగురు ప్లేయర్లతో ఆడుతుందని నెటిజన్లు అంటున్నారు. వాళ్లు అలా ఎందుకు అంటున్నారో నాకు అర్థం కావడం లేదు. వాళ్లు ఏం చెప్పాలనుకుంటున్నారు' అని నాగ్స్ అడగ్గా, విరాట్ ఒక్కసారిగా నవ్వేశాడు. 'నాకు కూడా తెలియదు. అయినా ఈ ప్రశ్న నన్ను ఎందుకు అడుతున్నావ్ అది ఫారిన్ ప్లేయర్లను అడుగు. నేను ఫారిన్ ప్లేయర్ కాదు. నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్‌నా' అని రివర్స్‌లో నాగ్స్‌ను విరాట్ అడిగాడు. దీనికి 'కచ్చితంగా కాదు' అని అతడు రిప్లై ఇచ్చాడు. ఈ వీడియోను ఆర్సీబీ తమ సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీనికి ఫన్నీ కామెంట్లు వస్తున్నాయి. ఫ్యామిలీతో లండన్‌లోనే ఉంటున్న కారణంగా ఐపీఎల్‌లోనూ ఆర్సీబీ మ్యాచ్‌ల మధ్య ఎక్కువగా గ్యాప్ వస్తే తనను అక్కడికే పంపించాలని ఫ్రాంచైజీని విరాట్ కోరినట్లు ప్రచారం సాగుతోంది. ఇందుకోసం స్పెషల్ ఫ్లైట్ ఏర్పాటు చేయాలని విరాట్ అడిగితే, ఫ్రాంచైజీ కూడా ఓకే చెప్పిందని వార్తలు వచ్చాయి. అయితే అవన్నీ ఫేక్ అని విరాట్ కొట్టిపారేశాడు. అలాంటిదేమీ లేదని అన్నాడు. మిస్టర్ నాగ్ బెంగళురుకు చెందిన ఒక కమెడియన్. అతని అసలు పేరు? డానిష్ సెయిట్ అలియాస్ డానీ. ఎదుటివారిని నొప్పించకుండా నవ్వించడం నాగ్స్ స్పెషాలిటీ. అతడు కొన్నేళ్లుగా ఐపీఎల్‌లో అర్సీబీకో ట్రావెల్ చేస్తున్నాడు. ప్రతీ సీజన్‌లో ఆర్సీబీ ప్లేయర్లతో ముఖ్యంగా విరాట్ కోహ్లీతో ఇలాంటి ఫన్నీ చిట్ చాట్ నిర్వహిస్తుంటాడు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య మంచి బాండింగ్ ఏర్పడింది. సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్స్, మీమ్స్‌ను ధైర్యంగా విరాట్‌ను అడిగేస్తాడు. అందుకే ఇలాంటి ప్రశ్నలు విరాట్‌ను అడగాలంటే నాగ్స్‌కే సాధ్యమంటూ నెటిజన్లు కమెంట్లు చేస్తున్నారు.



# స్వదేశానికి వెళ్లిన సన్‌రైజర్స్ ఆటగాడు ప్యాట్ కమిన్స్

పాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. ఈ గాయం కారణంగానే ఆయన గతేడాది యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే తాను మొదటి సగం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనని కమిన్స్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో బరిలోకి దిగేందుకు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి లభించలేదు. దీంతో తుది స్కాన్, ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఆయన స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. దీంతో హైదరాబాద్ జట్టుకు భారీ షాక్ తగలనుంది. కమిన్స్ గైర్హాజరీలో విధ్వంసకర బ్యాటర్ ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో హైదరాబాద్ ఈ సీజన్ మొదటి మ్యాచ్‌లో బెంగళూరు చేతిలో ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఫామ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉన్న హైదరాబాద్, తన తదుపరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. కమిన్స్ తిరిగి వచ్చే వరకు కిషనే జట్టును నడిపించనున్నాడు. తాజా సమాచారం ప్రకారం, ఆస్ట్రేలియాలో జరిగే వైద్య పరీక్షల్లో కమిన్స్ ఫిట్‌గా ఉన్నట్లు తేలితేనే ఆయన తిరిగి భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఏప్రిల్ 17 నాటికి ఆయన మళ్ళీ జట్టుతో కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ స్కాన్ నివేదికలు ప్రతికూలంగా వస్తే, ఈ సీజన్ మొత్తానికి ఆయన దూరం కావచ్చు. కమిన్స్ లేని పక్షంలో జట్టులో విదేశీ ఆటగాళ్లుగా ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ మలింగ వంటి వారు కీలకం కానున్నాడు. పాట్ కమిన్స్ కేవలం అద్భుతమైన బౌలర్ మాత్రమే కాదు, చతురత కలిగిన నాయకుడు కూడా. గత సీజన్‌లో జట్టును ముందుండి నడిపించిన ఆయన అనుభవం ఇప్పుడు సన్‌రైజర్స్‌కు ఎంతో అవసరం. అయితే ఇషాన్ కిషన్ నాయకత్వంలో యువ ఆటగాళ్లు రాణిస్తుండటం జట్టుకు సానుకూల అంశం. రేపు రాజీవ్ గాంధీ స్టేడియంలో లక్నోతో జరిగే మ్యాచ్‌లో హైదరాబాద్ విజయం సాధించి పాయింట్ల పట్టికలో ముందుకు వెళ్లాలని పట్టుదలగా ఉంది.



# 10న విడుదలవుతున్న డెకాయిట్

## ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం

అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.



# అంతర్జాతీయ వేదికపై మరోసారి.. అరుదైన ఘనత సాధించిన రష్మిక!

పేరుకే కన్నడ బ్యూటీ.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. అందం అభినయంతో కాదు నటనతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.. నేడు పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా చలామణి అవుతున్న ఈమె.. గత మూడు సంవత్సరాలుగా వరుస చిత్రాలతో.. ఊహించని విజయాలతో.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో స్టార్ హీరోల రికార్డులను కూడా బ్రేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్ , ది గర్ల్ ఫ్రెండ్, కుబేర ఇలా వరుస పెట్టి సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ వసూలు చేస్తూ.. బాక్సాఫీస్ క్వీన్ గా పేరు సొంతం చేసుకుంది రష్మిక మందన్న . ఇదిలా ఉండగా అటు కెరియర్ పరంగా బిజీగా మారిన ఈమె.. ఇటు వ్యక్తిగతంగా తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండ తో ఏడడుగులు కూడా వేసింది. ఇక ఇప్పుడు వివాహితగా మారిన తర్వాత తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి చేస్తున్న తొలి చిత్రం రణబాలి. ఇప్పటికే ఈ సినిమాలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్నారు. మరొకవైపు మైసా అనే సినిమాలో కూడా నటిస్తోంది రష్మిక . ఇలా కెరియర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా మారిన ఈమె తాజాగా మ-రోసారి అంతర్జాతీయ వేదికపై కనిపించనుంది. అంతేకాదు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సినీ నటిగా పేరు కూడా సొంతం చేసుకుంది రష్మిక. పూర్తి వివరాల్లోకి వెళితే.. జపాన్ లోని టోక్యోలో మే 23వ తేదీన జరగనున్న "క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026"లో రష్మిక ప్రజెంటర్ గా వ్యవహరించబోతోంది. ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈమె రెండవసారి కనిపించడం గమనార్హం.. 2024 లోనే ఈమె ఈ అవార్డ్స్ వేడుకల్లో ప్రజెంటర్ గా సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకసారి ఈ అవకాశం అందుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఈ ప్రతిష్టాత్మక వేదికపై వరుసగా రెండుసార్లు అవార్డులు అందజేస్తున్న తొలి భారతీయ నటిగా రష్మిక చరిత్ర సృష్టించింది. పైగా పుష్ప సినిమాతో జపాన్ లో భారీ క్రేజ్ సంపాదించుకున్న ఈమెను క్రంచీరోల్ సంస్థ "ఇండియా స్వీట్ హార్ట్" గా అభివర్ణించింది. ఇకపోతే ఈ క్రెడిట్ మొత్తం పుష్ప సినిమాకే లభిస్తుందని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే పుష్ప సినిమాలో శ్రీవల్లి పాత్రతో అందరినీ ఆకట్టుకుంది రష్మిక. జపాన్లో ఈ సినిమా విడుదల చేసినప్పుడు శ్రీవల్లి పాత్రకు అక్కడి జపాన్ ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఆమెకు విపరీతమైన ఫాలోయింగ్ కూడా వచ్చేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి సోషల్ మీడియా ఫాలోయింగ్ చూసి నిర్వహకులు ఈమెను వరుసగా మళ్లీ ఆహ్వానించినట్లు తెలుస్తోంది . ఏది ఏమైనా భారతీయ నటీమణులు ఇలా గ్లోబల్ స్టార్లుగా ఎదుగుతున్నారు అనడానికి రష్మిక మరో ఉదాహరణగా నిలిచింది అని చెప్పవచ్చు. ఇప్పటికే ఆస్కార్ వేదికపై ప్రియాంక చోప్రా రెండవసారి కనిపించి సంచలనం సృష్టించింది.



# రాముడు, పరశురాముడు.. రెండూ రణ్‌బీర్ కపూరే

## ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్

ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశురాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ. 1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ. 4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది. రామాయణం అనేది ఒక మహా కావ్యం. దీనిని ఏమాత్రం కుదించకుండా, ప్రతి కీలక ఘట్టాన్ని అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించేందుకే మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని రణ్‌బీర్ తెలిపాడు.



# ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు

## క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు

'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA